తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక

# జనంసాక్షి

www.janamsakshi.org

ఖమ్మం - నల్లగొండ

భద్రాద్రి కొత్తగూడెం సూర్యపేట యాద్రాద్రి భువనగిరి

గురువారం 24 జులై 2025

పేజీలు : 8




# గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు



కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుంది

## అర్హులందరికీ రేషన్ కార్డుల పంపిణీ

**మునుగోడు జూలై 23(జనంసాక్షి):** మునుగోడు మండల కేంద్రంలో ని అధికారిక క్యాంపు కార్యాలయంలో లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం లో ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యంతో కలిసి పాల్గొన్న మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి. మునుగోడు మండల పరిధి పలు గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు నూతనంగా మంజూరైన రేషన్ కార్డులను స్వయంగా అందచేసిన రాజ్ గోపాల్ రెడ్డి.రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ మునుగోడు మండల వ్యాప్తంగా 1828 నూతన రేషన్ కార్డులు మంజూరయ్యాయని,గత బిఆర్ఎస్ పాలన పదేళ్లలో అర్హులైన రేషన్ కార్డు లబ్ధిదారులకు ఒక్క రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని అన్నారు. కేవలం ఉప ఎన్నికలు వచ్చినప్పుడు మాత్రమే సంక్షేమ పథకాలు అందించారు,

పేదలకు అండగా ఉండడానికి ప్రతిక్షణం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుంది,పేదలకు సంక్షేమ పథకాలు అందిస్తుంటే బీఆర్ఎస్ ఓర్వలేక పోతుందనీ, గత ప్రభుత్వం దొడ్డు బియ్యం ఇస్తే వేలకు వేల రూపాయలు దళారుల చేతిలోకి వెళ్లాయనీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యం ప్రతి పేదవాడి కంచంలో మెతుకైందనీ, ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వం, పేదల పట్ల చిత్తశుద్ధితో పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చడానికి నిబద్ధతతో పనిచేస్తుంది.నాడు వైయస్ హాయంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు పంపిణీ

మిగతా3లో

నాడు వైఎస్ హయాంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు ఇచ్చింది

మళ్లీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు ఇస్తున్నారు

నేరాల నివారణకు క్షేత్రస్థాయిలో

# నిఘా ఉంచాలి

- ప్రజలకు అందుబాటులో ఉండాలి
- బాగా పని చేసేవారికి గుర్తింపు వస్తుంది
- అత్యవసర సమయాల్లో డయల్ 100కు ఫోన్ చేయాలి
- సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ




# రైతుల సంక్షేమమే ధ్యేయం

వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి




## అంబులెన్స్‌లో మహిళ ప్రసవం

**బూర్గంపహాడ్ జూలై 23 (జనంసాక్షి)**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపహాడ్ మండల కేంద్రం ప్రభుత్వ ఆసుపత్రి (సి హెచ్ సి) 108 అంబులెన్స్ వాహనంలో మహిళ ప్రసవించింది. ములకలపల్లి మండలం చింతలపాడు గ్రామానికి చెందిన రాజేశ్వరి అనే మహిళకు పురిటి నొప్పులు రావడంతో 108 వాహనానికి ఫోన్ కాల్ చేశారు. వెంటనే అంబులెన్స్ సిబ్బంది స్పందించి అక్కడకు చేరుకుని బాధితురాలిని ఆసుపత్రికి తీసుకువస్తుండగా మార్గమధ్యంలో పురిటి నొప్పులు ఎక్కువ కాగా వాహనాన్ని నిలుపుదల చేసి ఈఎంటి సుభద్ర అంబులెన్స్ పైలట్ సహాయం తీసుకుని పురుడు పోశారు. వెంటనే అందించవలసిన వైద్యాన్ని వారు అందించారు. ఆడపిల్ల జన్మించినదని, శిశువుకు పొడి, వెచ్చని, చూషణ సంరక్షణ అందించారు. అనంతరం బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువచ్చారు. వైద్యులు తల్లికి బిడ్డకు వైద్య పరీక్షలు నిర్వహించి వైద్యం అందించారు. తల్లి బిడ్డ ఆరోగ్యం క్షేమంగా ఉన్నదని తెలిపారు. వెంటనే స్పందించి చాకచక్యంగా డెలివరీ చేసిన అంబులెన్స్ సిబ్బందిని ఆసుపత్రి సూపరెంటెండెంట్ ముక్కంటేశ్వరావు అభినందించారు.

# వర్ష కాలంలో అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండాలి

- వరద ముంపు ప్రాంతాల్లో పర్యటించిన అర్‌డిఓ దామోదర్
- ముంపు గురై ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలి









**మణుగూరు, జూలై 23 (జనంసాక్షి):** మణుగూరు మండలంలో వరద ముంపు కు గురైన ప్రాంతాలను ఆర్డిఓ దామోదర్ పర్యటించారు. బుధవారం మండలంలోని సుందరయ్య నగర్, బాలాజీ నగర్ పగిడేరు ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఎక్కడ నుంచి వరద ఉధృతి వస్తుందో అధికారులను అడిగి తెలుసుకున్నారు. కాలువలు సరైన నిర్మాణం చేపట్టకపోవడం పెద్ద వాగులలో కొన్నిచోట్ల పూడికతీత చేయకపోవడం వల్ల కాలువ పొంగి ఇండ్లలోకి నీరు ప్రవహిస్తోంది. అధికారులు ఎప్పటికప్పుడు తాత్కాలిక పనులు చేపట్టడం వల్ల ప్రతి ఏడాది ఇదే పునరావృతం అవుతుంది. కాలువలు ఎక్కడ లోతు, వెడల్పు తక్కువ ఉన్న ఏరియాలో సరి చేయాలని సూచించారు. దీనికి శాశ్వత పరిష్కారం చేయాలని అధికారులకు సూచించారు. వర్షాకాలంలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులకు గురికాకుండా జాగ్రత్త తీసుకోవాల్సిన బాధ్యత అధికారులపైనే ఉంటుందని అన్నారు. మండలంలో ప్రమాదానికి గురై ప్రాంతాలను గుర్తించి ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అద్దంకి నరేష్ ,ఎంపీడీవో టి. శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ ప్రసాద్, సీఐ నాగబాబు, ఆర్ ఐ గోపి, ఎస్సై రంజిత్, మనీషా, రెవిన్యూ సిబ్బంది మండల పరిషత్ సిబ్బంది మున్సిపల్ సిబ్బంది పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## నేడు బిఆర్ఎస్ ఆధ్వర్యంలో మాజీ మంత్రి కేటీఆర్ జన్మదిన వేడుకలు



**పి.ఏ.పల్లి,జూలై 23(జనంసాక్షి)**
పి.ఏ.పల్లి,గుడిపల్లి మండల కేంద్రాలలో గురువారం ఉదయం 09:30 నిమిషాలకు,10:00 గంటలకు బి ఆర్ ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్,మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కె.టి.ఆర్) జన్మదిన వేడుకలను నిర్వహించడం జరుగుతుందని ఉమ్మడి బి.ఆర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు ఎల్గూరి వల్లపు రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,మాజీ ఎంపీటీసీ లు, సర్పంచులు,గ్రామ శాఖ అధ్యక్షులు,వార్డ్ మెంబర్లు,ఉప సర్పంచ్లు,యూత్ అధ్యక్షులు సకాలంలో హాజరై జన్మదిన వేడుకలను విజయవంతం చేయాలని కోరారు.




## ఘనంగా భారతీయ మజ్దూర్ సంగ్ సంస్థాపక దినోత్సవం వేడుకలు

### భారతీయ మజ్దూర్ సంఘ్ జిల్లా అధ్యక్షులు అనంతుల సతీష్

**కోదాడ టౌన్ జూలై 23 ( జనంసాక్షి)**
కోదాడ శివాజీ విగ్రహం బస్టాండ్ వద్ద ఆవరణంలో భవన నిర్మాణ కార్మికులతో చేత 70వ బి ఎం ఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో భారతీయ మజ్దూర్ సంఘ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు అనంతుల సతీష్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రపంచంలోనే అత్యధిక సభ్యత్వం కలిగినటువంటి కార్మిక సంస్థ అయినటువంటి భారతీయ మజ్దూర్ సంఘ 70వ దినోత్సవం పురస్కరించుకొని దేశవ్యాప్తంగా కార్మికుల సమస్యలు సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తున్న ఏకైక సంస్థ భారతీయ మజ్దూర్ సంఘ్ అని వారు పేర్కొన్నారు.అదేవిధంగా ఈరోజు కార్మికులు లేనిదే వ్యవస్థ లేదు వ్యవస్థ కోసం కార్మికులు నిరంతరాయంగా దినదిన కూలితో అభివృద్ధి చెందుతూ దేశాన్ని ఒక బహుత్తోక అభివృద్ధి పథంగా నడిపిస్తున్నటువంటి వ్యవస్థ కార్మిక వ్యవస్థ అని వారు అన్నారు.ఈ కార్యక్రమంలో భవన నిర్మ కార్మికులు డివిజన్ కన్వీనర్ పల్లపు రాజేష్,శ్రీనివాస్,నవీన్ మరియు భవన నిర్మన కార్మికులు పాల్గొన్నారు.

## అంగన్వాడి విద్యార్థులకు కుర్చీలు, పండ్లు పంపిణీ

**భూదాన్ పోచంపల్లి, జూలై 23(జనంసాక్షి):**
భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదినం సందర్భంగా బుధవారం భూదాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని 12వ వార్డ్ లో అంగన్వాడీ స్కూల్లో చామల టీం ఆధ్వర్యంలో చిన్న పిల్లలకు కుర్చీలు, పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గుత్తి బలశంకర్, ఓరుగంటి కళ్యాణ్ , తంతరపల్లి భాను , గంగాదేవి శ్రీశైలం, చరణ్, తదితరులు పాల్గొన్నారు.



## నేరాల నివారణకు క్షేత్రస్థాయిలో నిఘా ఉంచాలి

### సూర్యాపేట జిల్లా ఎస్పీ కె.నరసింహ




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
నేరాల నివారణకు క్షేత్రస్థాయిలో నిఘా ఉంచాలని జిల్లా ఎస్పీ కె.నరసింహ అన్నారు.బుధవారం జిల్లా పోలీస్ అధికారులతో నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు.పోలీస్ అధికారులు నేరాల నివారణలో సమిష్టిగా పని చేయాలని, క్షేత్ర స్థాయిలో నిఘా ఉంచాలని ఆదేశించారు. సమీక్ష లో భాగంగా నేరాల నమోదు, పెండింగ్ కేసులు, కోర్టు మానిటరింగ్, శిక్షలు అమలు, డయల్ 100 కాల్స్, సిటిజన్ ఫీడ్ బ్యాక్ క్యూ ఆర్ కోడ్ పని తీరు, ఫిర్యాదుల పై స్పందన, వాహనాల తనిఖీ, అనుమానిత వ్యక్తుల కదలికలు, రౌడి షిటర్స్ పై నిఘా, రోడ్డు ప్రమాదాల నిర్మూలన, సైబర్ మోసాల్లో నగదు రిఫండ్, దొంగతనాల కేసుల్లో కేసుల డిటెక్షన్ మొదలగు అంశాలను సమీక్షించారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ విజువల్ పోలీసింగ్ నిర్వహించాలని, పెట్రోలింగ్, బీట్స్ సమర్థవంతంగా నిర్వహించి ప్రజలకు భరోసా కల్పించాలని ఆదేశించారు. దుకాణ సముదాయల్లో, కాలనీలలో, గ్రామాల్లో, రహదారుల వెంట సీసీ కెమెరాలు ఏర్పాటు కోసం ప్రజల్లో అవగాహన కల్పించాలని, దీనిపై ఎక్కువగా దృష్టి సారించాలని అన్నారు. సైబర్ మోసాలపై, మహిళా భద్రతపై అవగాహన కల్పించాలని అన్నారు. వర్షసూచన ఉన్నప్పుడు అప్రమత్తంగా పని చేయాలని, వరదలు, నీటి ప్రవాహం అవకాశం ఉన్న ప్రాంతాల్లో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎరువుల అమ్మకాల విషయంలో అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ప్రజలతో కలిసి మెలిసి ఉండాలని,ప్రభుత్వ హాస్టల్ లాంటివి విజిట్ చేయాలని ఆదేశించారు.గంజాయి స్వాధీనం, నకిలీ విత్తనాల స్వాధీనం కేసుల్లో బాగా పని చేసినందుకు సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ ను ఎస్పీ నరసింహ అభినందించారు.ఈ మేరకు ఐజి కార్యాలయం నుండి వచ్చిన మెరిటోరియస్ సర్వీస్ రివార్డును సిసిఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్ కు అందించి శుభాకాంక్షలు తెలిపారు.ఉత్తమంగా విధులు నిర్వర్తించే పోలీసు సిబ్బందికి అందించే రివార్డులలో అత్యుత్తమైనది మెరిటోరియస్ సర్వీస్ రివార్డ్.ఈ కార్యక్రమంలో సూర్యాపేట డీఎస్పీ ప్రసన్నకుమార్, డీసీఆర్బీ ఇన్స్పెక్టర్ హరిబాబు, సీసీఎస్ ఇన్స్పెక్టర్ శివ కుమార్, రంజిత్ రెడ్డి, సీఐలు చరమంద రాజు, రజిత, శివ శంకర్, నాగేశ్వరరావు, రామకృష్ణా రెడ్డి, నరసింహారావు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న షాగ చంద్రశేఖర్ రెడ్డి



**చౌటుప్పల్ జూలై 23 (జనంసాక్షి) :**
మండలంలోని పంతంగి గ్రామానికి చెందిన ఆనగంటి ముత్యాలు గత కొద్ది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి మృతి చెందడంతో,ఆ గ్రామ స్థానిక బిజెపి నాయకులు భాజపా జిల్లా అధ్యక్షులు శాగ చంద్రశేఖర్ రెడ్డికి తెలియజేయడంతో వెంటనే స్పందించిన చంద్రశేఖర్ రెడ్డి మృతుడి కుటుంబానికి 10000/- రూపాయలు అందజేసి తన దాతృత్వం చాటుకున్నారు. ఈ యొక్క కార్యక్రమం లో ఈ కార్యక్రమం లో మాజీ సర్పంచ్ పాలకూర్ల జంగయ్య గౌడ్, మాజి బిజెపి మండల అధ్యక్షుడు చినుకని మల్లేశం, వార్డు సభ్యులు అంతటి వేణు, మిర్యాల రవి, ఆనగంటి ఐలయ్య, బాత రాజు వెంకటేశం, కడగంచి తిరుమలేష్ బండ శేఖర్ ఆనగంటి రవి, అంతటి రాజేష్, పల్లె వెంకటేష్, గుండె పురం నరేష్, గరిషే నవీన్, రాజేష్, మణి తదితరులు పాల్గొన్నారు.

## కుమ్మరుల బోనాల జాతరను జయప్రదం చేయండి



**కొండమల్లేపల్లి, జులై 23 (జనంసాక్షి):**
జులై 27న ఆదివారం జరగనున్న ధర్వేశిపురం శ్రీ ఎల్లమ్మ తల్లి దేవాలయం వద్ద కుమ్మరి శాలివాహన సంఘం బోనాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా బోనాల జాతర నిర్వహిస్తున్నామని ఏడుకొండల వెంకటేశం అన్నారు. బుధవారం కుమ్మరి శాలివాహన సంఘం నియోజకవర్గ అధ్యక్షుడు తోటపల్లి కిరణ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో కుమ్మరుల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏడుకొండల వెంకటేశం మాట్లాడుతూ కుమ్మర శాలివాహన సంఘం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో రాష్ట్ర స్థాయిలో బోనాల పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించినట్లు గా జిల్లా స్థాయిలో కూడా బోనాల పండుగ అత్యంత వైభవంగా నిర్వహించేందుకు జిల్లా స్థాయి కమిటీని ఎన్నుకోవడం జరిగిందన్నారు.ఈ కమిటీలో ఏడుకొండల సత్యవతి వెంకటేశం బోనాల జాతర చైర్మన్ గా, రాధారపు బిక్షపతి, గంగాధర వెంకటేశ్వర్లు వైస్ చైర్మన్లుగా ఎన్నుకున్నా మన్నారు. ఈ కార్యక్రమాన్ని దిగ్విజయం చేసేందుకు నల్గొండ జిల్లా వ్యాప్తంగా ప్రతి గ్రామం నుండి అధిక సంఖ్యలో కుమ్మర సోదర సోదరీమణులు అధిక సంఖ్యలో పాల్గొని బోనాల జాతరను విజయవంతం చేయాలన్నారు. కుమ్మర్ల శ్రావణమాస తొలి బోనాల జాతరకు సంబంధించిన కరపత్రాన్ని విడుదల చేశారు. కుమ్మరులు ఐక్యంగా ఉండి మన హక్కులను సాధించుకోవాలని సూచించారు.

ప్రతి ఒక్కరు విద్యా, ఉద్యోగ, వ్యాపార, రాజకీయంగా ఉన్నత పదవులను అధిరోహించి కుమ్మరి కులానికి ఉపయోగ పడాలన్నారు. తాను మన కుమ్మరి కులానికి ఎప్పుడు అండగా ఉంటానని అన్నారు. కుమ్మరులను గ్రామదేవతల వద్ద పూజారు లుగా నిర్మించేందుకు తెలంగాణ ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. కుమ్మరి కుండలో దేవతా మూర్తులకు బోనం సమర్పించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రతి కార్యానికి కుండని ఉపయోగిస్తారని కుమ్మరుల ప్రాధాన్యత ప్రపంచానికి చాటి చెప్పాలని ఆయన సూచించారు. అనంతరం కుమ్మరి శాలివాహన సంఘం కమిటీ ఆధ్వర్యంలో ఏడుకొండల వెంకటేశం, తోటపల్లి కిరణ్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కుమ్మర సంఘం మండల అధ్యక్షుడు ఏరుకొండ రాము, మాజీ వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్ మాడుగుల యాదగిరి, బొడ్డుపల్లి ఎల్లయ్య, బొడ్డుపల్లి దశరథం, తోటపల్లి వెంకటయ్య, బత్తుల కృష్ణయ్య, అంజయ్య, గణపురం యాదయ్య, ఏరుకొండ వెంకటయ్య, బొడ్డుపల్లి బాలకృష్ణ, బొడ్డుపల్లి చంద్రమౌళి, మేడిపల్లి జంగయ్య, బత్తుల పరమేష్, బొడ్డుపల్లి రామకృష్ణ, బొడ్డుపల్లి రమేష్ చంద్ర, తోటపల్లి శ్రీనివాస్, ఏరుకొండ సైదులు, బత్తుల జంగయ్య, ఏరుకొండ రామచంద్రం, తోటపల్లి శ్రీనివాస్, నెల్లికంటి గోపి, ఏరుకొండ నరేష్, గణపురం లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.



### మొక్కలను నాటడమే కాకుండా వాటిని

# సంరక్షించాలి

**కోదాడ, జులై 23 (జనంసాక్షి):**
మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించే బాధ్యత కూడా తీసుకోవాలి అని జిల్లా అడిషనల్ కలెక్టర్ రాంబాబు అన్నారు. బుధవారం 100 రోజుల కార్యక్రమంలో భాగంగా 8వ వార్డు బాలాజీ నగర్‌లో మున్సిపల్ శాఖ ఆధ్వర్యంలో ఇంటింటికీ మొక్కలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ మొక్కలను తీసుకోవడం మాత్రమే కాకుండా, వాటిని బాధ్యతగా పరిరక్షించాలి. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత అని అన్నారు. పర్యావరణాన్ని మెరుగుపర్చడంలో ప్రతి ఇంటి భాగస్వామ్యం కీలకమని ఆయన పేర్కొన్నారు.మొక్కల పంపిణీ అనంతరం అదే ప్రాంతంలో గిరిజన సోదరులు జరుపుకునే ప్రత్యేక పండుగ అయిన తీజ్ ఉత్సవాల్లో అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో మున్సిపల్ కమిషనర్ రమాదేవి, అధికారులు భవాని, రాజయ్య, వార్డ్ ఆఫీసర్ శ్రీకాంత్, ఆర్పి దుర్గ, భూక్యా పాపా నాయక్, భూక్యా కోటి నాయక్, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతుల సంక్షేమమే ధ్యేయం

### వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి

సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):
సూర్యాపేట పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యాలయంలో బుధవారం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అధ్యక్షతన సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ అభివృద్ధి కోసం డైరెక్టర్లతో పలు అంశాలపై చర్చించి పలు తీర్మానాలు చేశారు.అనంతరం ఆయన వచ్చే సీజన్ లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాల్సిన బాధ్యత తమపై ఉందన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఈ కమిటీ పని చేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో ఉన్నత శ్రేణి కార్యదర్శి ఫసియోద్దీన్ ముక్రం, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు ధరావత్ వీరన్న నాయక్, ఆర్తి కేశవులు, చెన్నోజు నర్సింహ చారి, నకిరేకంటి బాలకృష్ణ, పచ్చిపాల వెంకన్న, అబ్దుల్ కరీం, మాడ్గుల నవీన్, ఉప్పుల సత్యనారాయణ, గోపగాని పెద్ద వెంకన్న, దాసరి తిరుమలరావు, గోగుల పద్మ, సత్తిరెడ్డి, యుడిసీ ఖాసీం తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు విషజ్వరాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### జిల్లా అదనపు కలెక్టర్ పి. రాంబాబు

**మునగాల, జూలై 23(జనంసాక్షి):**
ప్రస్తుత సీజన్లో గ్రామాలలో విషజ్వరాలు ప్రబలే అవకాశం ఎక్కువగా ఉన్నందున వైద్య ఆరోగ్య సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ పి రాంబాబు సూచించారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైద్య సిబ్బంది నిరంతరం గ్రామాలలో పర్యటించి పరిశుభ్రతపై అవగాహన కల్పించాలని, ముందస్తుగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్యం అందించాలని సూచించారు. అనంతరం ఆయన మండల కేంద్రంలో గల బాలాజీ రైస్ మిల్లులో తనిఖీలు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి రవీందర్, వైద్య సిబ్బంది, మండల ఆర్ఐ రామారావు తదితరులు పాల్గొన్నారు.



# గత ప్రభుత్వం పదేళ్లలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదు

చేసిందని,నేడు మళ్ళీ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలోనే ఇందిరమ్మ ఇండ్లు,రేషన్ కార్డులు వస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ నిజాయితీగా ప్రజలకు సేవ చేస్తూనే ఉంటుందనీ ప్రజలకు భరోసాఇచ్చారు.ఇదే కార్యక్రమాన్ని ఉద్దేశించి ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం లబ్ధిదారులకు కొన్ని నిబంధనలు పెట్టడంతో లబ్ధిదారులు గృహ నిర్మాణాలు చేసుకోలేక ఇక్కట్లు పడుతున్నారని వాటిని వీలైతే సడలింపు చేసే విధంగా చూడాలని అధికారులకు సూచన చేశారు. కులాల కతీతంగా పార్టీలకతీతంగా లబ్ధిదారులకు అందేలా చూడాలని అధికారులను విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో డిసిసిబి



చైర్మన్ కుంభం శ్రీనివాస్ రెడ్డి,జిల్లా జాయింట్ కలెక్టర్ కే శ్రీనివాస్, చండూరు ఆర్డిఓ శ్రీదేవి, ఏఎంసీ చైర్మన్ ధోటి నారాయణ,ఇన్చార్జి ఎంపీడీవో విజయభాస్కర్, ఇంచార్జ్ మండల రెవెన్యూ అధికారి నేలపట్ల నరేష్, పలు శాఖల అధికారులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, రేషన్ కార్డుల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.



### ఘనంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఆవేస్ చిస్తి

**భువనగిరి, జులై 23(జనంసాక్షి)**
భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి పుట్టినరోజు సందర్బంగా భువనగిరి మున్సిపల్ రాయగిరి లోని సహృదయ వృద్ధ అనాధ ఆశ్రమం లో కాంగ్రెస్ నాయకులు అతహర్ ఆధ్వర్యంలో అన్న దాన కార్యక్రమం చేపట్టడం జరిగింది.ఈ సందర్బంగా పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి ఇదే విధంగా పార్లమెంట్ లో కొట్లాడి నిధులు తీసుకువచ్చి భువనగిరి పార్లమెంట్ ను అభివృద్ధి లో ముందుంచాలని కోరారు. ఎంఎంటీఎస్ కొరకు తెచ్చిన నిధులు పుట్టినరోజు కానుకగా భావిస్తామని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా గ్రంథాలయ సమితి చైర్మన్ అవేస్ చీస్తీ మాజీ మున్సిపల్ చైర్మన్ లు పోతంశెట్టి వెంకటేష్, పీసీసీ మెంబెర్ తంగెల్లపల్లి రవి కుమార్, కాంగ్రెస్ నాయకులు పులిగిల్ల బాలయ్య, శివ, సుధాకర్, పాండు, శివ తదితరులు పాల్గొన్నారు.



### మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి

**భూదాన్ పోచంపల్లి, జూలై 23(జనంసాక్షి):**
మండలంలోని ఇంద్రియాల, గౌస్ కొండ, జిబ్లక్ పల్లి గ్రామాలతో పాటు పట్టణంలోని 13వ వార్డులో ఇటీవల మృతి చెందిన మృతుల కుటుంబ సభ్యులను భువనగిరి మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డి పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, జిల్లా నాయకులు కోట మల్లారెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ కందడి భూపాల్ రెడ్డి, మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి చిలువేరు బాల నరసింహ, పట్టణ ప్రధాన కార్యదర్శి గుడిగంటి మల్లేష్ గౌడ్, నాయకులు నోముల మాధవరెడ్డి, బండి కృష్ణ, కర్నాటి అంజమ్మ, యువజన నాయకులు చింతకింది కిరణ్, నోముల ఉపేందర్ రెడ్డి, పలు గ్రామాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

### మున్సిపల్ మాజీ చైర్మన్ బర్రె జహంగిర్

**భువనగిరి, జులై 23 (జనంసాక్షి):**
భువనగిరి పార్లమెంట్ సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి యువజన కాంగ్రెస్ లో చేస్తూ అంచలంచలుగా ఎదుగుతూ గత పది సంవత్సరాలు కేసీఆర్ అరాచక పాలన ఎప్పటికప్పుడు ఎండగడుతూ ఎన్నో అక్రమ కేసులు మోపబడిన పోలీసులు లాటి చార్జి చేసి తీవ్రమైన గాయాలైనప్పటి కూడా నమ్మిన సిద్ధాంతం కోసం కాంగ్రెస్ పార్టీ ఈ రాష్ట్రంలో అధికారంలోకి తేవడం కోసం చాలా కిరణ్ కుమార్ రెడ్డి ఎంతో కృషి చేశారని పార్లమెంటు సభ్యునిగా ప్రతిపక్షంలో ఉన్న టిఆర్ఎస్ పార్టీ రాష్ట్రంలో రేవంత్ రెడ్డి పరిపాలనపై ప్రవేశపెడుతున్న ప్రజా సంక్షేమ పథకాలపై అనేక రకమైన ఆరోపణలు చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎప్పటికప్పుడు టిఆర్ఎస్ నాయకులు టిఆర్ఎస్ పార్టీ చేస్తున్న అసత్య ప్రచారాలను తిప్పికొడుతూ దేశంలో నరేంద్ర మోడీ చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరంతరం పోరాడుతూ ఉత్తమ పార్లమెంటరుగా,పార్లమెంటు ఎన్ని రోజులు నడిస్తే అన్ని రోజులు పూర్తిస్థాయిలో హాజరై ఈ ప్రాంతంలో మరి ముఖ్యంగా భువనగిరి రాయ గిరి వరకు ఎంఎంటిఎస్ మూడో లైను కోసం పార్లమెంటులో అనేకమార్లు ప్రస్తావించడం జరిగింది.కేంద్ర ప్రభుత్వం 412 కోట్ల రూపాయలు మంజూరు



చేస్తూ మొదటి విడతగా 100 కోట్ల రూపాయలను విడుదల చేసి భువనగిరి మూడో మెట్రో రైల్వే ట్రాక్ పనులు ఈరోజు జరుగుతున్నయంటే చామల కిరణ్ కుమార్ రెడ్డి కృషి ఎంతో ఉందని అన్నారు. అలాగే బీబీనగర్ ఎయిమ్స్ హాస్పటల్లో ప్రజలకు అన్ని రకాల వైద్యం అందించేటట్లుగా పూర్తిస్థాయిలో ఎక్రిమెంట్లు ఏర్పాటు చేయడం అన్ని అన్ని రకాల రోగులకు బీబీనగర్ ఎయిమ్స్ హాస్పటల్లోనే వైద్యం అందించేటట్లు కృషి చేస్తున్న చామల కిరణ్ కుమార్ రెడ్డి ని అభినందిస్తూ రానున్న రోజుల్లో మరి ఉన్నత స్థాయిలోకి ఎదగాలని శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని కోరుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ బర్రె జహంగీర్ కౌన్సిలర్ పడిగేల ప్రదీప్ కైరంకొండ వెంకటేష్ రాచమల్ల రమేష్ అతహార్ సామల రవీందర్ సేవాదళ్ పట్టణ అధ్యక్షులు డాకూరి ప్రకాష్ వెలిగే సురేందర్ నాగారం శంకర్ చిన్నగారి బలరాం కవిత సిరికొండ శివకుమార్ గుమ్మిడెల్లి రమేష్ దాసరి మధు సాల్వేరు ఉపేందర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# ఉపరాష్ట్రపతి రాజీ నామ పై బిజెపి వివరణ ఇవ్వాలి

## బీహార్ ఓటర్ల సమగ్ర సవరణ వెనక బిజెపి ఎన్నికల ఉద్దేశం దాగి ఉంది : సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వేస్లీ




**భువనగిరి, జులై 23 (జనంసాక్షి)**
ఉపరాష్ట్రపతి రాజ్యసభ చైర్మన్ జగదీప్ ధన్కర్ రాజీనామా పై బిజెపి వివరణ ఇవ్వాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ డిమాండ్ చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉపరాష్ట్రపతి రాజీనామా పార్లమెంట్లో తీవ్ర చర్చకు దారితీస్తుంది అన్నారు. భారీగా నోట్ల కట్టలతో పట్టుబడిన కేసులో విచారణ ఎదుర్కొంటున్న హైకోర్టు న్యాయమూర్తి యశ్వంత్ వర్మ పై వ్యవహరించిన తీరు, కాశ్మీర్ పహల్గం వైఫల్యం పై ప్రతిపక్ష నాయకునికి ఎక్కువ సమయం ఇచ్చిన నేపథ్యంలో రాజీనామా జరిగినట్లు ఆరోపణలు వస్తున్నాయన్నారు. దీనిపై బిజెపి సమగ్ర వివరణ ఇవ్వాల్సిందేనని పేర్కొన్నారు. బీహార్ ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ లో కేంద్ర బిజెపి ప్రభుత్వ ఎన్నికల ఉద్దేశం దాగి ఉందన్నారు. ఎన్నికల కమిషన్ ఒక అడుగు ముందుకు వేసి భారత పౌరసత్వాన్ని నిర్ణయించే విషయంలో ప్రవేశిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. బంగ్లాదేశ్ చొరబాటు దారుల పేరుతో మైనార్టీల ఓట్లు తగ్గించడానికి కుట్రలు పన్నుతున్నారన్నారు. రానున్న ఎన్నికలలో ఎలాగైనా గెలవాలని బిజెపి విఫల ప్రయత్నం చేస్తుందన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకుంటున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ఆగస్టు 8న దేశవ్యాప్తంగా నిరసన తెలుపుతున్నామన్నారు ఎన్నికల కమిషన్ అ ప్రజాస్వామ్యిక విధానాలపై మండల స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు నిరసన తెలుపుతామన్నారు. రాష్ట్ర శాసనసభ బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను కల్పిస్తూ రాష్ట్రపతికి పంపించిందన్నారు. మూడు నెలలు దాటుతున్న నేటికీ ఆ విషయంపై ఆమోదం తెలపలేదని, కనీసం బిజెపి తమ అభిప్రాయ వివరణ ఇవ్వలేదన్నారు. రాష్ట్రంలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీ రిజర్వేషన్లు అమలు కాకుండా కేంద్రము పనిచేస్తుందన్నారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్రానికి రావలసిన నిధులపై ఒత్తిడి తీసుకురావడంలో ఘోరంగా విఫలమైనారని తెలిపారు. వారి వల్ల రాష్ట్రానికి ఏ విధమైన ఉపయోగం లేదన్నారు. బీబీనగర్ ఎయిమ్స్ లో నేటికీ నిధుల కొరతతో వైద్యం సరిగా అందడం లేదన్నారు. రాష్ట్రంలోని కొన్ని ప్రభుత్వ ఆసుపత్రిలో అందుతున్న వైద్యం మాదిరిగానే దేశంలోని అత్యంత ప్రతిష్టాత్మకమైన ఎయిమ్స్ వైద్యశాలలో వైద్యం అందుతుందని ఎద్దేవా చేశారు. ఎయిమ్స్ లో అన్ని రకాల వైద్య సేవలు అందే విధంగా సిబ్బందిని మౌలిక సదుపాయాలు కొరకు నిధులు కేటాయించాలన్నారు. మూసి ప్రక్షాళన కోసం రూ4.5 వేల కోట్లు కావాలని కేంద్రానికి పంపిన ఫలితం లేదన్నారు. మూసి కాలుష్యంతో ఇక్కడి మహిళలకు గర్భస్రావాలు, ప్రజలకు చర్మ వ్యాధులు, ఇతర అనేక వ్యాధులకు ప్రజలు గురవుతున్నారని ఆవేదన వ్యక్తపరిచారు. మూసి ప్రాజెక్టు కోసం నిధులు వెంటనే కేటాయించాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం సమస్యల పరిష్కారం కోసం కేంద్రానికి నేరుగా వినతి పత్రాలు అందజేస్తుందని దీనివల్ల ప్రయోజనం లేదన్నారు. ప్రజా అభిప్రాయాలను తీసుకొని అఖిలపక్షం ఆధ్వర్యంలో కేంద్రం పై పోరాటం చేయాలన్నారు. ప్రైవేటు విద్యాలయాలు, కార్పొరేట్ విద్యాలయాలలో ఇష్ట రాజ్యంగా ఫీజులు వసూలు చేస్తూ దోపిడీకి చేస్తున్న విషయంపై విద్యార్థి సంఘాలు చేస్తున్న పోరాటాలకు సిపిఎం మద్దతు ఉంటుందన్నారు. గురుకులాలను జిల్లా ప్రతిపాదికన మెరిట్ నిర్వహించాలని కోరారు. రాష్ట్రాన్ని కేంద్రంగా తీసుకోవడంతో విద్యార్థులు తమ స్థానికతను కోల్పోతున్నారని వివరించారు. దీంతో గురుకులాలలో చేరికలు తగ్గిపోతున్నాయన్నారు. నిరుద్యోగ జేఏసీ ఆధ్వర్యంలో ఉద్యోగాల కోసం ఆందోళన చేస్తే అరెస్టులు చేసుకోవడం కాంగ్రెస్కు చెల్లిందన్నారు. ఎన్నికల్లో గెలిచిన తర్వాత రెండు లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలలు అవుతున్న నేటికీ జాబ్ క్యాలెండర్ను ప్రకటించలేదన్నారు.

కొత్త నోటిఫికేషన్ వేయకపోవడంతో విద్యార్థులు చదువుకొని ప్రతిభ ఉన్న ఉద్యోగాలు రావడం లేదన్నారు. రాష్ట్రంలో వివిధ శాఖలలో ఉన్న ఖాళీలను భర్తీ చేయాలన్నారు. ఆర్టీజెన్సీ కింద పనిచేస్తున్న విద్యుత్ కార్మికులకు పర్మినెంట్ చేయడం లేదన్నారు. ఎన్నికల ముందు తమ ప్రకటించిన సంక్షేమ పథకాలను రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదన్నారు. వ్యవసాయ కార్మికులకు సంవత్సరానికి రూ. 12,000, మహిళలకు రూ. 2500,కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం, ఎస్సీ, ఎస్టీలకు దళిత బంధువు లాంటి వూసే ఎత్తడం లేదన్నారు. రాష్ట్రంలో 30 లక్షల మంది ఇల్లు లేక అద్దె ఇండ్లలో నివాసం ఉంటున్నారని తెలిపారు. ఇండ్ల నిర్మాణ నిధులు కేటాయింపు అర కొరగానే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇంటి స్థలాలు లేని వారికి 120 గజాలు స్థలం చొప్పున ఇవ్వాలన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలన్నారు. సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్రంలో నెలకొన్న సమస్యలను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకుపోయిన నిర్లక్ష్యం వహిస్తున్నారని తెలిపారు. ప్రజా సంక్షేమం పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఆ ప్రజలే గుణపాఠం చెప్తారని తెలిపారు. బనకచర్ల ప్రాజెక్టుపై అఖిలపక్ష పార్టీ నాయకులతో మాట్లాడి కేంద్రంతో మాట్లాడాలని కోరారు. బనకచర్లపై ఏపీతో ఇలాంటి చర్చలు జరగలేదని రాష్ట్ర ప్రభుత్వం చెప్తుంటే ఏపీ మంత్రి బనకచర్లపై మాట్లాడినామని, త్వరలోనే ప్రాజెక్టు పనులు పూర్తవుతాయని అక్కడి ప్రజలకు తెలియజేస్తున్నాడు అన్నారు. ఇందులో నిజానిజాలు తెలియవలసి ఉందన్నారు.

పక్క రాష్ట్రమైన తమిళనాడులో స్టాలిన్ తమ రాష్ట్ర సమస్యల పరిష్కారం కోసం అఖిలపక్షాలను కలుపుకొని ముందుకు పోతున్నారన్నారు. అదే తరహాలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించి కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా ఉద్యమాలను అణచి వేయడానికి చూస్తే పత్తి ఘటన తప్పదని హెచ్చరించారు. కేంద్రం మాదిరిగానే రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందన్నారు 8 గంటల పనిని 10 గంటలకు మారుస్తూ సంతకాలు చేశారన్నారు. కనీస వేతనం అమలు జరగడం లేదన్నారు. బసవతారక నగర్ భూమిని లాక్కునేందుకు ప్రైవేటు గుండాల తోటి ప్రజలపై దాడి చేయిస్తున్నారని విమర్శించారు. ఆ పేద ప్రజలకు సిపిఎం మద్దతు ఇచ్చి అండగా ఉంటుందన్నారు.ఉపాధి హామీ కూలీలకు రోజుకురూ. 600,కనీసం 200 రోజుల పని దినాలు కల్పించాలన్నారు. ఈ విలేకరుల సమావేశంలో సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎండి జహంగీర్, రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జెల్లెల పెంటయ్య, జిల్లా కమిటీ సభ్యులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి, బొల్లు యాదగిరి, గంగాదేవి సైదులు, గడ్డం వెంకటేష్, పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.




# మానవత్వం చాటుకున్న లావుడి భాష

**కొండమల్లేపల్లి, జులై 23 (జనంసాక్షి):**
మానవసేవే మాధవసేవ అని ప్రతి ఒక్కరు మధర్ థేరిసాను స్ఫూర్తిగా తీసుకొని సహాయం చేసే గుణాన్ని అలవర్చుకోవాలని విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ రాష్ట్ర కోఆర్డినేటర్, పుడమి రత్న జాతీయ విశిష్ట సేవ అవార్డు గ్రహీత లావుడి బాషా అన్నారు. బుధవారం వారి అన్న లావుడి లచ్చిరాం సంవత్సరికం సందర్భంగా పట్టణంలోని మహాలక్ష్మి మహిళా వృద్ధాశ్రమంలో బియ్యం అందజేశారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఫ్యాషన్ టెక్నాలజీ ఆధ్వర్యంలో బంజారా ఎంబ్రాయిడరీ, జువెలరీపై పరిశోధనలు చేయడానికి వచ్చిన అన్ని రాష్ట్రాల విద్యార్థులతో కలిసి వృద్ధాశ్రమంలోని వృద్ధులతో ఆప్యాయంగా పలకరించారు. మాదాపూర్ లో నీట్ వేర్ డిజైన్ ఫిఫ్త్ సెమిస్టర్ చదువుతున్న విద్యార్థులు మాట్లాడుతూ సమాజసేవే లక్ష్యంగా నిరుపేదలకు సేవ చేయడమే దృఢ సంకల్పంతో ఎంతోమంది నిరుపేదలకు వివిధ రకాలుగా అండగా నిలుస్తూ వివిధ రంగాల్లో అనేక రకమైన సామాజిక సేవలు చేస్తూన్నా విలేజ్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షులు లావుడి బాషాకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ప్రొఫెసర్ రామకృష్ణ, మాదిరెడ్డి సంధ్యారెడ్డి, జానకి, వృద్ధాశ్రమంలోని వృద్ధులు, వీడిఎస్ సిబ్బంది, పలు రాష్ట్రాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాలతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరు

## ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్

## రామన్నపేటలో రాష్ట్రవ్యాప్త బంద్ విజయవంతం

**రామన్నపేట, జూలై 23 (జనంసాక్షి):**
నిర్బంధాలతో అక్రమ కేసులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని ప్రభుత్వం అవలంబించే విద్యా వ్యతిరేక విధానాలపై ఎస్ఎఫ్ఐ ఉద్యమిస్తుందని ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్ అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని, పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల రాష్ట్ర వ్యాప్త బంద్ రామన్నపేటలో సంపూర్ణ బంద్ జరిగింది. మండలంలో ఉన్న కళాశాల, పాఠశాలలు స్వచ్ఛందంగా బందు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 నెలల కాంగ్రెస్ పాలనలో విద్యార్థులకు ఎలాంటి ప్రయోజనం జరగడంలేదని, కనీసం రాష్ట్రానికి విద్యాశాఖ మంత్రిని కూడా కేటాయించలేదని అన్నారు. గత ఆరు సంవత్సరాల నుండి విద్యార్థులకు రావలసిన 8300 కోట్ల రూపాయల ఉపకార వేతనాలు బోధన రుసుములను విడుదల చేయకుండా కాలయాపన చేస్తూ విద్యార్థులను మోసగిస్తుందని అన్నారు. విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కలెక్టరేట్ ముట్టడిలో విద్యార్థులపై పోలీసులు పాషవికంగా లాఠీ చార్జి నిర్వహించి అరెస్టు చేసి రాత్రి వరకు పోలీస్ స్టేషన్లో నిర్భందించడం అప్రజాస్వామికమని అన్నారు. బందు జరగకుండా విద్యార్థి నాయకులని అన్ని మండలాల్లో అరెస్టులు చేసి నా కూడా విద్యార్థుల స్వచ్ఛందంగా బందు పాటించారని, అరెస్టులతో విద్యార్థి ఉద్యమాలను ఆపలేరని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకురాలు పొట్లచెరువు గాయత్రి, నాయకులు భూక్య సంతోష్ నాయక్, బత్తిని సందీప్, తాటిపాముల ఉదయ్, యాదాసు చరణ్, గట్టు నరేష్, సిల్వర్ రమేష్, అక్షిత, వందన, నవదీప్, కొమ్ము నరేష్, శాంతి కుమార్, వల్లమల్ల నరేష్, యాదాస్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా మాస కల్యాణ మహోత్సవం

మేళ్లచెరువు( జనం సాక్షి)
మేళ్లచెరువు మండల కేంద్రంలో స్థానిక శ్రీ ఇష్టకామేశ్వరి సమేత స్వయంభు శంభో లింగేశ్వర స్వామి దేవస్థానంలోబుధవారం ఆరుద్ర నక్షత్రం మాస శివరాత్రి సందర్భంగా దేవాలయంలో ఉదయం 9:30 గంటలకు గోపూజ కార్యక్రమం నిర్వహించి అనంతరం వనమోత్సవ కార్యక్రమం నిర్వహించి ప్రతినెల నిర్వహించు స్వామి వారి మాస కళ్యాణం అత్యంత వైభవంగా బ్రాహ్మణోత్ములు చే నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగింది . కావున స్వామివారి వారి కృపకు పాత్రులు కాగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఆలయ ఈవో నాగేళ్ల శంబిరెడ్డి, విష్ణువర్ధన్ శర్మ, ధనంజయ శర్మ,ఆలయ సిబ్బంది ఆలయ చైర్మన్ తదితరులు పాల్గొన్నారు. కమిటీ సభ్యులు పాల్గొనడం జరిగినది.



# ఫుడ్ ఇన్ఫెక్షన్ తోనే బాలిక మృతి

**కస్తూరిబా సిబ్బంది నిర్లక్ష్యం నిండు ప్రాణం బలి**

**ఉడకబెట్టి ఒక రోజు దాటిన తరువాత పెట్టిన కోడి గుడ్ల వల్లే డెత్**

**వెక్కి వెక్కి ఏడుస్తూ వివరించిన మృతురాలి అక్క**



**మర్రిగూడ, జూలై 23 (జనంసాక్షి)**
ఫుడ్ పాయిసన్ తో చిన్నారి మృతి చెందిన ఘటన మర్రిగూడ మండలంలో చోటు చేసుకుంది. కాసింత కాసులకు కక్కుర్తిపడిన హాస్టల్ నిర్వాహకురాలి వల్ల భవిష్యత్తు చూడని బాలిక కన్ను మూసింది. ఓ నియోజకవర్గ స్థాయి లీడర్ ప్రోగ్రాంలో మిగిలిన గుడ్లను తెచ్చుకొని, మరుసటి రోజు పిల్లలకు పెట్టడం వల్లే సంఘటన జరిగినట్లు అనేక అనుమానాలు ఉత్పన్నం అవుతున్నాయి..! ఇక వివరాలలోకి వెళ్తే..మండలంలోని కస్తూరిభా వసతి గృహంలో శివన్నగూడెం గ్రామానికి చెందిన గుణగోని లింగయ్య కూతురు నందిని(13) 8వ తరగతి చదువుతుంది. మండలం వ్యాప్తంగా గత ఆదివారం నిర్వహించిన ప్రోగ్రాంలో మిగిలిన గుడ్ల కూరను తెచ్చుకున్న, హాస్టల్ సిబ్బంది కనీస జాగ్రత్తలు పాటించకుండా పిల్లలకు పెట్టడంతో, సోమవారం రాత్రి ఫుడ్ పాయిసన్ తో 18మంది చిన్నారులు ఆసుపత్రి పాలయ్యారు. ఈ క్రమంలో నందిని ఆరోగ్య పరిస్థితి బాగోలేదనే అమ్మాయిని కుటుంబ సభ్యులకు అప్పజెప్పారు. చికిత్స పొందుతూ చిన్నారి తుది శ్వాస విడిచింది. జనం సాక్షి పత్రికలో ఫుడ్ పాయిసన్ గురించి వచ్చిన కథనం ఆధారంగా, జిల్లా వైద్య అధికారి విచారణ చేసినప్పటికి, తన సిబ్బందిని రక్షించే కార్యక్రమం ముందు వేసుకున్నారు తప్ప, పిల్లల ఆరోగ్యంపై శ్రద్ధ పెట్టనందుకే ఈ పరిస్థితి ఏర్పడిందని స్థానికులు అనుకుంటున్నారు..!? ఏదేమైనా చిన్నారి మృతిపై విచారణ జరిపి, నిర్లక్ష్యం వహించిన అధికారులపై, హాస్టల్ నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# సిరిపురం పాల సంఘం రద్దయినట్టు చేస్తున్న ప్రచారం సరికాదు

**నా గెలుపును తట్టుకోలేక కొంతమంది చేస్తున్న కుట్ర**

**పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు సిలివేరు వెంకటయ్య**





**రామన్నపేట, జూలై 23 (జనంసాక్షి):** సిరిపురం పాల ఉత్పత్తిదారుల సంఘం ఎన్నికల్లో అధ్యక్షుడిగా ఎన్నికైన నాపై కొంతమంది వ్యక్తిగత కక్ష దృష్టిలో పెట్టుకొని పాల సంఘం రద్దయిందని తప్పుడు ప్రచారం చేయడం తగదని సిరిపురం పాల ఉత్పత్తిదారుల సంఘం అధ్యక్షుడు సిలివేరు వెంకటయ్య బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో గత నెల 30వ తేదీన పాల సంఘం ఎన్నిక జరిపి వచ్చిన ఎన్నికల అధికారి నియామక పత్రం ఇవ్వడం జరిగిందని దీనిపై నమస్తే తెలంగాణ పత్రికలో పాలకవర్గం రద్దు అయినట్లు తప్పుడు ప్రచారం చేయిస్తున్నారని, నాకు ఎలాంటి నోటీసులు రాలేదని పాలకవర్గం రద్దు కాలేదని తెలిపారు. మీడియాను తప్పు దోవ పట్టిస్తూ నిందారోపణ చేయడం సరికాదన్నారు. నా గెలుపును జీర్ణించుకోలేని కొంత మంది అడ్డంకులు సృష్టించినా రైతుల అభివృద్ధి కోసం కృషి చేస్తూ పాల సొసైటీని ముందుకు తీసుకెళ్తానని తెలిపారు.



## అస్తిత్వాన్ని త్యాగం చేసిన ముంపు గ్రామస్థులకు ఇందిరమ్మ ఇండ్లు

మర్రిగూడ, జూలై 23( జనంసాక్షి)
ప్రజా ప్రయోజనాల కోసం తాము పుట్టిన నేలను, పెరిగిన వాతావరణాన్ని, వారసత్వ గురుతులను, పెనవేసుకున్న బంధాలను, గ్రామీణ అస్తిత్వాన్ని త్యాగం చేసిన ముంపు గ్రామస్తులకు మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ గోపాల్ రెడ్డి ప్రత్యేక చొరవతో ఇందిరమ్మ భరోసా లభించింది... శివన్న గూడెం ప్రాజెక్టు కింద ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం నిర్వాసితులకు ఇచ్చిన మాట ప్రకారం ఇందిరమ్మ ఇల్లులను మంజూరి చేయించిన ఎమ్మెల్యే... ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన 53 మంది నిర్వాసితులకు మునుగోడు లోని క్యాంపు కార్యాలయంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలను అందించారు.. మునుగోడు నియోజకవర్గ ప్రజల అభివృద్ధి కోసం మీ నివాసాలను మీ భూములను, మీరు పెరిగిన వాతావరణన్ని, మీ అస్తిత్వాన్ని త్యాగం చేశారని ముంపుకు గురైన నర్సిరెడ్డిగూడెం లోని ప్రతి నిర్వాసితునికి అండగా ఉంటానని కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ..భరోసా ఇచ్చారు,



## పచ్చని చెట్లతోనే మానవాళికి ప్రాణవాయువు

**వన మహోత్సవమును ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలి**

**స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వనమహోత్సవం**

**మున్సిపల్ కమిషనర్ రమాదేవి**

**కోదాడ టౌన్ జూలై 23 ( జనంసాక్షి )**
పచ్చని చెట్లను పెంచితేనే మానవాళికి ప్రాణవాయువు అందుతుందని కోదాడ మున్సిపల్ కమిషనర్ రమాదేవి అన్నారు. బుధవారం పట్టణంలోని శ్రీనగర్ కాలనీ ప్రైమరీ స్కూల్ లో స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన వన మహోత్సవం కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటి సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలన్నారు. అనంతరం ప్రభుత్వ ఉపాధ్యాయు లు ట్రస్టు సభ్యుడు చారుగండ్ల రాజశేఖర్ వెంటి లెటర్ తో ఆక్సిజన్ యొక్క ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పైడిమర్రి సత్తిబాబు,ప్రధాన కార్యదర్శి ఓరుగంటి కిట్టు,పైడిమర్రి సతీష్, పందిరి సత్యనారాయణ,షేకు శ్రీనివాసరావు, వెంపటి ప్రసాద్, మహంకాళి హుస్సేన్,పబ్బ గీతా, రమణ,సాయి, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలు

**రామన్నపేట, జూలై 23 (జనంసాక్షి):**
భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుభాష్ సెంటర్లో కేకు కట్ చేసి కార్యకర్తలకు మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సిరిగిరెడ్డి మల్లారెడ్డి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మొహమ్మద్ జమీరుద్దీన్ నాయకులు పున్న రమేష్ మొహమ్మద్ నాసర్, గోదాస్ పృథ్వీరాజ్, మొహమ్మద్ రెహాన్, సాల్వేర్ లింగం, జెల్ల వెంకటేశం, కొత్తపల్లి అబ్రహం కుమార్, మొహమ్మద్ అక్రమ్, కోట సుధాకర్, బొడ్డు శంకరయ్య, గురుకు శివ, బత్తుల నవీన్ కుమార్, కేశవదాసు వెంకటేశం, మీర్జా బషీర్ బేగ్, మొహమ్మద్ మన్సూర్ అలీ, కొమ్ము శేఖర్, గొలుసుల ప్రసాద్, మేడి శంకరయ్య, మహమ్మద్ మహబూబ్ అలీ, మీర్జా ఖదీర్ బేగ్, మొహమ్మద్ కరీం, చింతల కృష్ణ, మహమ్మద్ రిజ్వాన్, మొహమ్మద్ అజార్, కక్కిరేణి రవీందర్, మహమ్మద్ జానీ, గాదె నరసింహ తదితరులు పాల్గొన్నారు.



# 200 కోట్ల మంది మహిళలకు జీరో టికెట్ల మైలురాయి అభినందనీయం

**- దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు- మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ప్రయాణం పొందిన 200 కోట్ల మహిళలు**

చందంపేట, జులై 23(జనంసాక్షి)
ఉచిత ప్రయాణంతో మహిళలు ఎంతో సంతోషంగా ఉన్నారని దేవరకొండ ఆర్టీసీ డిపో మేనేజర్ తల్లాడ రమేష్ బాబు అన్నారు. బుధవారం డిపో ఆధ్వర్యంలో స్థానిక బస్ స్టేషన్ లో మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు జరిగిన నేపథ్యంలో సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్థానిక తహసీల్దార్ మధుసూదన్ రెడ్డి, సీఐ నరసింహులు హాజరై మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణాలను మహిళలు సద్వినియోగం చేసుకోవడం శుభ పరిణామం అన్నారు. దేవరకొండ డిపో పరిధిలో 1.96 కోట్ల ప్రయాణాలతో రూ.103.91 కోట్ల ఆదాయం ఆర్జించడం గర్వకారణమన్నారు. మహిళలు ఉచిత ప్రయాణం ద్వారా ఆర్థిక స్వావలంబన పొందుతున్నారని తెలిపారు. డిపో మేనేజర్ రమేష్ బాబు మాట్లాడుతూ ఉచిత ప్రయాణంతో కొన్ని ఇబ్బందులు తలెత్తుతున్నప్పటికీ ఆర్టీసీ సిబ్బంది సహకారంతో అధిగమిస్తున్నామని అన్నారు. ముందు ముందు బస్సుల సంఖ్యను పెంచుకుంటూ ప్రయాణికులకు మెరుగైన సౌకర్యాలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా బ్రిలియంట్ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ బాలికల పాఠశాల విద్యార్థినిలకు పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ పడాల సైదులు, ఎంఎఫ్ వెలుగు కృష్ణయ్య, ఆర్టీసీ సిబ్బంది, మహిళా ప్రయాణికులు, తదితరులు పాల్గొన్నారు.






# రైతన్నలని దగా చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

**అమలు కాని హామీల పై భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి జాయింట్ కలెక్టర్ కు వినతి పత్రం**



**భువనగిరి, జులై 23 (జనంసాక్షి)**
భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు పక్కిర్ రాజేందర్ రెడ్డి ఆధ్వర్యంలో జేసీ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఊట్కూరి అశోక్ గౌడ్ మరియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో గత శాసనసభ ఎన్నికలలో రైతులకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాము. కాంగ్రెస్ పార్టీ అధికారంలోనికి రాగానే రైతులకు ఎలాంటి శరతులు లేకుండా 2 లక్షల రుపాయల వరకు రుణమాఫీ 9-12-2023 వరకు మాఫీ చేస్తామని ఇచ్చిన హామీని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేసారు. రైతులకు ప్రతి ఎకరానికి 15వేల రూపాయలు ప్రతి సం?రానికి ఇస్తామని పదిరకాల రైతు పండించే వ్యవసాయ ఉత్పత్తులకు క్వింటాలకు 500 రూ?యలు కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మద్దతు ధరపై బోనస్ ఇస్తామని హామిని అమలు చేయాలని తెలియజేసారు. రుణమాఫీ కాని రైతులకు 2లక్షల రుణమాఫీని వెంటనే అమలు చేయాలి. పది రకాల పంటలకు వరిధాన్యం, మొక్కజొన్న, కందులు, సోయాబీన్స్, పత్తి, మిర్చి, పసుపు, ఎర్రజొన్న, చెరుకు 500రు?యలు బోనస్ చెల్లించాలిఅని ,రైతులకు ప్రతి ఎకరానికి పదిహేనువేల రూ?యలు ప్రతి సం?రానికి రైతు భరోస చెల్లిచాలి అన్నారు . ప్రధానమంత్రి ఫసల్ భీమాను అమలు చేయాలి. నకిలి విత్తనాలు విక్రయించే వారిపై చర్యలు తీసుకొనుటకు ప్రతి జిల్లాలో ఒక స్థాయిలో అధికారి స్థాయిలో విజిలెన్స్ లో మానిటేరింగ్ కమిటీని ఏర్పాటు చేసి. సబ్సిడిపై రైతులకు వ్యవసాయ యంత్ర పరికరాలను అందించాలని .పండ్ల తోటల రైతులను ఆదుకోవాలి. తుర్కపల్లి మండలంలో గంధమల్ల రిజర్వాయర్ భూనిర్వాసితులకు నష్టపరిహారం ఎకరానికి 75,00,000/- రూపాయలు మరియు ప్రభుత్వ భూమి నిర్వాసితులకు కేటాయించాలి.భోగస్ రైతుల పేర్ల మీది రైస్ మిల్లర్లు ఒడ్లు కొనుగోలు సెంటర్ల ద్వారా ధాన్యాన్ని సేకరించి ఏదైతే ఉందో వారిని రైసి మిలర్ల వారిని ఆరికట్టాలి నిజమైన రైతులను కాపాడాలి మరియు రైస్ మిల్లర్ల మీద చర్యలు తీసుకోవాలి.బస్వాపురం రిజర్వాయర్ ద్వారా రైతులకు నీరు అందించాలి మరియు బూనాదిగాని కాల్వ నిర్మించాలి ఈరోజు వినతిపత్రం ద్వారా తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు జైనపల్లి శ్యామ్ సుందర్ రెడ్డి, కాదురీ అచ్చయ్య ,పట్నం శ్రీను,పన్నల చంద్ర శేఖర్, మంగు నర్సింహా రావు, కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి రాములు, గుండ్ల గోపాల్, ఉడుత భాస్కర్ ,కనుకుంట్ల రమేష్ ,కొలిచెలిమి మల్లికార్జున్, బాలరాజు ,ప్రవీణ్ రెడ్డి, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ఆధ్వర్యంలో నిర్వహించిన బంద్ సక్సెస్



అడవిదేవుపల్లి జనం సాక్షి (జూలై 23)
భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) కమిటీ ఆధ్వర్యంలో అడవిదేవులపల్లి మండలంలో ఉన్న విద్యాసంస్థలను బంద్ నిర్వహించడం జరిగింది అని విద్యార్థి సంఘ నాయకులడు శివ అన్నారు. అనంతరం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి 18 నెలలు గడుస్తున్న విద్య రంగానికి మంత్రిని కేటాయించకపోవడం ప్రభుత్వ వైఫల్యానికి నిదర్శనం అన్నారు. కాంగ్రెస్, బిఆర్ఎస్ ప్రభుత్వల లో విద్యారంగాన్ని నాశనం చేస్తుందని విమర్శలు చేస్తూ ఇది దద్దమ్మ ప్రభుత్వమని చెప్పిన ప్రస్తుత ముఖ్యమంత్రి అధికారంలో వచ్చిన తర్వాత విద్యారంగాన్ని తుంగలో తొక్కినట్టు సమస్యల సుడిగుండంలో నెట్టివేస్తున్న ఈ ప్రభుత్వాన్ని దద్దమ్మ ప్రభుత్వం అని అన్నారు.ఇప్పటివరకు తెలంగాణ రాష్ట్రంలో 8600 కోట్ల పెండింగ్ స్కాలర్షిప్లు సుమారు 70 కోట్ల గిరిజన హాస్టల్ బకాయిలను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని అన్నారు. రాష్ట్రంలో అద్దె భవనాలలో నడుపుతున్న కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో గురుకులాలు సంక్షేమ హాస్టలకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు. విద్యాధికారులు పర్యవేక్షణ లోపం వలన గ్రామీణ ప్రాంతాలలో విద్యావ్యవస్థ చిన్న భిన్నం అవుతుందన్నారు. కావున తక్షణమే ఖాళీగా ఉన్న ఎంఈఓ ,డిఈఓ పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మధ్యాహ్న భోజన అమలు చేస్తామని వాగ్దానాలు ఇస్తున్నారే తప్ప ఆచరణలో పెట్టకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రభుత్వ పెద్దలకు కమిషన్ల మీద ఉన్న శ్రద్ధ ప్రభుత్వ విద్యను బలోపేతం చేయడంపై లేదన్నారు. తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగానికి బలోపేతం చేయకుంటే బకాయిలో ఉన్న స్కాలర్షిప్ ,మెస్ చార్జీలను విడుదల చేయకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఎమ్మెల్యేలను మంత్రులను అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శివ, ఉపేందర్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# కళాకారులకు డప్పులు బహూకరించిన బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్



**కొండమల్లేపల్లి, జులై 23 (జనంసాక్షి):**
డప్పు కళ ఒకప్పుడు ప్రజల జీవితాల్లో భాగంగా ఉండేదని డప్పు కళాకారుల కళలను బ్రతికించేందుకు మండల కేంద్రంలోని గుమ్మడవల్లి గ్రామంలో డప్పు కళాకారులైన ఎస్సి సామాజిక సోదరులకు గుమ్మడవల్లి గ్రామనివాసి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్ తమ సొంత నిధులతో డప్పు కళాకారులకు 16 డప్పులను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డప్పు వాయిద్యం అనేది తెలంగాణ సంస్కృతిలో ఒక ముఖ్యమైన భాగం అని పుట్టుక నుండి చావు వరకు ఏ శుభ, అశుభ కార్యమైనా డప్పు వాయిద్యంతో వినిపించాల్సిందేనని డప్పు ఒక సాంస్కృతిక సంప్రదాయంలా మారిందన్నారు. కాలక్రమేణా డప్పు కళాకారుల సంఖ్య తగ్గిందని పూర్వం వేల సంఖ్యలో ఉన్న డప్పు కళాకారులు, ఇప్పుడు వందల సంఖ్యకు తగ్గిపోయారన్నారు. కారణం ఇతర వాయిద్యాల ప్రాచుర్యం జీవనోపాధి అవకాశాలు తగ్గడమేనని కొంతమంది కళాకారులు తమ కళను కాపాడుకునేందుకు ప్రయత్నించడం సంతోషకరమన్నారు. డప్పు కళాకారులు జానపద బాణీలతో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ ప్రజలను అలరిస్తూ జననాట్య మండలి వంటి సంస్థలు ఈ కళను ప్రోత్సహించడంలో ముఖ్యమైన పాత్ర పోషించాయన్నారు. డప్పు కళను బతికించుకునేందుకు డప్పు కళాకారులు వివిధ కార్యక్రమాలలో పాల్గొంటున్నారని కొందరు బృందాలుగా ఏర్పడి ప్రదర్శనలు ఇస్తున్నారని మరికొందరు సాంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొని తమ కళను ప్రదర్శిస్తున్నారన్నారు. గుమ్మడవల్లి గ్రామ అభివృద్ధిలో తన వంతుగా అన్ని వర్గాల ప్రజలకు తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతులు పరమేష్, రాము, రమేష్, కిరణ్, గోవర్ధన్, ఆనంద్, లాలయ్య, అంజయ్య, లింగం, బుచ్చయ్య, పెత్రయ్య, యాదయ్య, ముత్యాలు, ఈదయ్య, ప్రభాకర్, స్వామి తదితరులు పాల్గొన్నారు.




# ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తలపెట్టిన బంద్ విజయవంతం

## స్వచ్ఛందంగా ప్రవేట్ పాఠశాలలను బంద్ చేసిన యాజమాన్యాలు

**పి.ఏ.పల్లి,జూలై 23(జనంసాక్షి)**
ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో తలపెట్టిన బందు బుధవారం విజయవంతమైంది.పి.ఏ.పల్లి మండల కేంద్రంలో ఉన్న ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు స్వచ్ఛందంగా పాఠశాలలను బంద్ చేశారు.ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల సైతం బంద్ కు మద్దతు తెలిపారని ఎస్ఎఫ్ఐ దేవరకొండ డివిజన్ అధ్యక్షుడు జెల్లెల్ల ఇద్దె రాములు తెలిపారు.ఆర్టీసిలో ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని,ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్,లెక్చరర్ పోస్టులు భర్తీ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు జిల్లా కమిటీ సభ్యులు పొట్ల రాకేష్, మహేష్, అన్వేష్, చెర్రీ, సందీప్, రాజు,శ్రీకాంత్, ఆంజనేయులు,హారిక,సరస్వతి,మంజుల,శారద, అమ్ములు,సుకన్య తదితరులు పాల్గొన్నారు.

## రామన్నపేటలో కాలుష్య సిమెంట్ పరిశ్రమ నిర్మిస్తే

# మరో పోరాటం తప్పదు

## సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ

**రామన్నపేట, జూలై 23 (జనంసాక్షి):**
రామన్నపేటలో అదాని అంబుజా సిమెంట్ పరిశ్రమ నెలకొల్పితే మరో ప్రతిఘటనా పోరాటం తప్పదని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. బుధవారం హైదరాబాద్ నుండి సూర్యాపేట వెళుతున్న క్రమంలో రామన్నపేట సుభాస్ సెంటర్లో సిపిఎం మండల నాయకులను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశీయ బడా పెట్టుబడిదారు నైనా అదాని సిమెంట్ పరిశ్రమ నెలకొల్పి పచ్చని పల్లెల్లో కాలుష్య భూతాన్ని పెంచి పోషించాలని చూస్తే కమ్యూనిస్టులు చూస్తూ ఊరుకోరని హెచ్చరించారు. ప్రజా అభిప్రాయ సేకరణలో మండల వ్యాప్తంగా ప్రజలు ముక్తకంఠంగా వ్యతిరేకించినా మళ్లీ దొడ్డి దారిన వచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, పోరాటాల పురిటి గడ్డ అయిన రామన్నపేట ప్రజలు మరోసారి తిరగబడి ప్రతిఘటిస్తారని అన్నారు. ప్రజాభిప్రాయ సేకరణలో వచ్చిన రిపోర్టుని బహిర్గతం చేయాలని, వెంటనే సిమెంట్ పరిశ్రమను రద్దు చేస్తున్నట్లు ప్రకటించాలని అన్నారు. పరిశ్రమ ఏర్పాటు చేయవద్దని, రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవాలని, ముఖ్యమంత్రిని త్వరలోనే కలుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటీ సభ్యుడు బల్గూరి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యులు బోయిని ఆనంద్, మండల కమిటీ సభ్యులు గొరిగే సోములు, పట్టణ కార్యదర్శి మునికుంట్ల లెనిన్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు గంటపాటు శివకుమార్,డివైఎఫ్ఐ మండల అధ్యక్ష కార్యదర్శులు శానకొండ రామచంద్రం, మెట్టు శ్రవణ్ కుమార్, ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి పుట్టల ఉదయ్ కుమార్, ఆముద ఆంజనేయులు, భావండ్లపల్లి సత్యం,కూనూరు గణేష్, రాసాల రమేష్, పొట్లచెరువు నాగయ్య తదితరులు పాల్గొన్నారు.



# అమెరికాలో రీసెర్చ్‌కు ఎంపికైన ప్రశాంత్ దేవకు అభినందనలు

**రిటైర్డ్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ యేకుల రాజారావు**



**కొండమల్లేపల్లి, జులై 23 (జనంసాక్షి):** అమెరికా దేశంలో రీసెర్చ్ కు ఎంపికైన చందంపేట మండల పెద్దమూల మారుమూల కుగ్రామం నుండి ప్రస్థానం మొదలై పెద్దవూర మండలం చింతపల్లి గ్రామంలో ప్రాథమిక విద్యతో చిన్న గ్రామాల నుండి జీవనం మొదలుపెట్టి అంతర్జాతీయ ఖ్యాతి పొంది అమెరికాలోని నార్త్ డకోటా స్టేట్ యూనివర్సిటీలో గ్రాడ్యుయేట్ రీసెర్చ్ అసిస్టెంట్‌గా వ్యవసాయ రీసెర్చ్‌కు ఎంపికైన యేనిక ప్రశాంత్ దేవను బుధవారం పట్టణ కేంద్రంలోని పాలకేంద్రం గెస్ట్ హౌస్‌లో వివిధ సంఘాల నాయకులు యేనిక ప్రశాంత్ దేవను, వారి తల్లిదండ్రులను ఘనంగా సన్మానించి అభినందనలు తెలిపి ప్రశాంత్ సాధించిన విజయంపై ప్రత్యేకంగా ప్రశంసల వర్షం కురిపించిన డాక్టర్ యేకుల రాజారావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెద్దమూల వంటి మారుమూల గ్రామం నుండి ప్రశాంత్ అమెరికా వరకు చేరుకోవడం మనందరికీ గర్వకారణం అని ఇది కేవలం అతని వ్యక్తిగత విజయం మాత్రమే కాదని కృషి, పట్టుదల ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలనైనా అధిరోహించవచ్చని నిరూపించిన గొప్ప ఉదాహరణ అని అన్నారు. ప్రశాంత్ ప్రయాణాన్ని స్ఫూర్తిదాయకంగా అభివర్ణిస్తూ అనేక ఆర్థిక సామాజిక అడ్డంకులను అధిగమించి ప్రశాంత్ ఉన్నత స్థాయికి చేరుకోవడం అభినందనీయం అని యువత అతడిని ఆదర్శంగా తీసుకుని తమ లక్ష్యాలను సాధించుకోవాలి అని పిలుపునిచ్చారు. అనంతరం గురుకుల ఉపాధ్యాయులు చేపూరి చెన్నయ్య మాట్లాడుతూ ప్రశాంత్ కేవలం ఉన్నత చదువులకే కాకుండా, వ్యవసాయ పరిశోధనల్లో భాగస్వామి కావడం ద్వారా మన దేశ వ్యవసాయ రంగానికి కూడా మేలు చేస్తారని ఆశిస్తున్నాం అని ఇది సమాజానికి అతడు అందించే గొప్ప సేవ అని అన్నారు. ఈ కార్యక్రమలో యేకుల అనిత సురేష్ కుమార్, బోయిని చంద్రమౌళి, అడ్వకేట్ నూనె సురేష్, సలిచీమల పర్వతాలు, జాగటి జనార్ధన్, అన్నిమల్ల యాదయ్య, యశ్వంత్, సాయిశ్రీ, ఎర్ర వెంకటయ్య, వల్కి కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తాం



సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి): లయన్స్ క్లబ్ సభ్యులు అందిస్తున్న సహకారం తోనే సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని, 2025-26 సంవత్సరంలో కూడా సభ్యులు తమ సహకారాన్ని అందజేయాలని లయన్స్ క్లబ్ సూర్యాపేట ప్రెసిడెంట్ మిర్యాల సుధాకర్ అన్నారు.లయన్స్ సర్వీస్ సెంటర్ నందు ప్రెసిడెంట్ మిర్యాల సుధాకర్ అధ్యక్షతన లయన్స్ క్లబ్ సూర్యాపేట సర్వసభ్య సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సభ్యులందరికీ ధన్యవాదాలు తెలిపారు. ఈ సంవత్సరం సభ్యుల సహకారంతో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని అన్నారు. లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్ పర్యటన నేడు చందన కాలేజీలో జరుగుతుందని, ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ అవార్డులు పొందిన గుడిపూడి వెంకటేశ్వరరావు, నూకల వెంకట రెడ్డి, పటేల్ నరసింహ రెడ్డి, కొండపల్లి లక్ష్మారెడ్డి, కొండ సతీష్, బండారు రాజా, మీలా వంశీ,వెంపటి శబరినాథ్,గండూరి కృపాకర్ ను సన్మానించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే దోసపాటి గోపాల్, లయన్స్ క్లబ్ సూర్యాపేట కార్యదర్శి గుండా లక్ష్మయ్య, కోశాధికారి పాశం అనంతరావు, సభ్యులు మీలా మహదేవ్, అడ్వకేట్ శశిధర్, మిర్యాల వెంకటేశ్వర్లు, ఉప్పల రాజేంద్రప్రసాద్, చీకుల్ల కృష్ణ, పోలబోయిన నరసయ్య యాదవ్, కక్కిరేణి చంద్రశేఖర్, మనసాని నాగేశ్వరరావు, తోట శ్యాం ప్రసాద్, కొత్త మల్లిఖార్జున్, బెజగం ఫణి, యాదా కిరణ్, రాచకొండ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# ఎన్నారైల సేవా దృక్పథం గొప్పది

**ఎమ్మెల్యే పిలుపుతో గ్రామానికి ఎన్నారైల చేయూత**

**సిడిపిఓ పారిజాతం**

**మునగాల, జులై 23 (జనంసాక్షి):** మండల పరిధిలోని బరాఖత్ గూడెం గ్రామంలో అంగన్వాడీ సెంటర్-3 పక్కా భవన నిర్మాణానికి నిధులు మంజూరై ఆరు నెలలు కావస్తున్నా అనుకూలమైన స్థలం లేక గ్రామస్తులు ఇబ్బందులు పడుతున్నారు. ఇట్టి విషయాన్ని గ్రామస్తులు ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి దృష్టికి తీసుకెళ్లగా ఆమె పిలుపు మేరకు గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు జెట్టి వీరారెడ్డి చొరవ తీసుకొని అమెరికాలో నివసిస్తున్న ఎన్నారైలు ఏనుగుల వెంకటేశ్వరరావు, జెట్టి ప్రశాంత్ రెడ్డి, గడ్డం మధుకర్ రెడ్డి, ముదిరెడ్డి మధుకరరెడ్డి, ముదిరెడ్డి సూర్యనారాయణరెడ్డి, వెలిగేటి కరుణాకర్, గుండు చంద్రకిరణ్, గోళ్లముడి శ్రీనివాసరావు, జెట్టి రోహిత్ రెడ్డిల సహకారంతో 6 లక్షల రూపాయలతో 160 గజాల స్థలాన్ని కొనుగోలు చేశారు. బుధవారం అట్టి స్థలానికి సంబంధించిన అగ్రిమెంట్ ను ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్ చేతుల మీదుగా సీడీపీఓ పారిజాతంకు గ్రామ ప్రజల సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా సిడిపిఓ పారిజాతం మాట్లాడుతూ, ఎమ్మెల్యే పద్మావతి పిలుపుమేరకు ఎక్కడో విదేశాలలో ఉద్యోగరీత్యా స్థిరపడినా కూడా సొంత గ్రామంపై మమకారంతో అంగన్వాడి కేంద్రానికి ఆర్థిక సహాయం అందించిన ఎన్నారైల సేవా గుణం గొప్పదని కొనియాడారు. వారిని ఆదర్శంగా తీసుకొని పలువురు గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమేష్ దీన్ దయాళ్, అంగన్వాడి సూపర్వైజర్ సరిత, అంగన్వాడీ టీచర్ హమీద, గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్వేత, గ్రామ పెద్దలు జెట్టి రాంరెడ్డి, ఓరుగంటి రవి, నర్రాల రుక్మారావు, పూర్ణ శంకర్ రావు, రాయిరాల సుమన్, బోనాల శ్రీధర్ పలువురు పాల్గొన్నారు.

# భూమి, కూలీ పోరాటాలను ఉధృతం చేస్తాం

**తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి నాగయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి కొండమడుగు నరసింహ**



**భువనగిరి,జులై 23 (జనంసాక్షి)** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న మిగులు భూములను భూమిలేని పేదలకు పంచాలని, కనీస వేతనాలు చట్టం అమలు చేసి రోజు కూలీ 800 రూపాయలు ఇవ్వాలని రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో భూమి, కూలీ పోరాటాలను ఉధృతంగా నిర్వహిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి.నాగయ్య తెలిపారు. బీబీనగర్ మండల కేంద్రంలోని పి.ఆర్.జి ఫంక్షన్ హాల్ లో జరుగుచున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సమావేశాల సందర్భంగా ప్రారంభ సూచికగా సంఘం జెండాను నాగయ్య ఆవిష్కరించన అనంతరం కేరళ మాజీ ముఖ్యమంత్రి, అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం వ్యవస్థాపకులో ఒకరైన కామ్రేడ్ వి.ఎస్ అచ్యుతానందన్ మృతికి కమిటీ సంతాపాన్ని తెలియజేసి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనమైన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులను ఉద్దేశించి నాగయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో వివిధ రకాల సంబంధించిన ప్రభుత్వ భూములు లక్షలాదికరాలు ఉన్నాయని వాటిని భూమిలేని పేదలకు పంచడానికి నీటి కాంగ్రెస్ ప్రభుత్వానికి ఏమి ఇబ్బంది అవుతుందో తెలియజేయాలని ప్రశ్నించారు. గత పాలకులు పది సంవత్సరాలు మాటలతో కాలమెల్లదీశారని విమర్శించారు. నేటి ప్రభుత్వము అనేక వాగ్దానాలు చేసి అధికారంలోకి వచ్చిన తర్వాత ఎందుకు వాటిని అమలు చేయడం లేదని అన్నారు. రాష్ట్రంలో లక్ష మందికి పైగా గుడిసెలు వేసుకొని జీవిస్తున్నారని వారందరికీ 120 గజాల స్థలమిచ్చి ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని చేపట్టాలని డిమాండ్ చేశారు. గత 60, 70 సంవత్సరాలుగా ప్రభుత్వ భూములను సేద్యం చేసుకుంటున్నా పేదలందరికీ పట్టాదారు పాసుబుక్కులు ఇవ్వాలని నాగయ్య కోరారు. తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆర్. వెంకట్రాములు మాట్లాడుతూ రాష్ట్రంలో అనేక మంది వ్యవసాయ కార్మికులు పేదలు తమ నివాస ప్రాంతాల్లో సరైన పనులు దొరకక కనీస వేతనం అమలు జరగక నేటికీ వలసలు పోతున్న పరిస్థితి ఉందని ఆవేదన వెలిబుచ్చారు. ఇప్పటికైనా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీస వేతనాలు చట్టాన్ని అమలు చేసి రోజు కూలీ 800 వందల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేసినారు. వ్యవసాయ కూలీలు నివసిస్తున్న ప్రాంతాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్నాయని వ్యవసాయ కూలీలు నివసిస్తున్న ప్రాంతాల్లో ప్రత్యేక నిధులు కేటాయించి రోడ్లు, విద్యుత్తు, డ్రైనేజీ, మంచినీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ కూలీలకు ఇస్తానన్న 12 వేల రూపాయలు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా విద్యా, వైద్యం అందుబాటులో లేక పేదలు తమ కూలి డబ్బులన్నింటిని వాటికే ఖర్చు చేస్తున్నారని ప్రభుత్వ రంగంలో కూడా విద్య, వైద్యము అందించాలని డిమాండ్ చేశారు. రానున్న కాలంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వ్యవసాయ కూలీలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం పై పోరాటాలు కొనసాగిస్తామని తెలియజేశారు. ఇంకా ఈ సమావేశంలో జాతీయ కమిటీ సభ్యులు బుర్రి ప్రసాద్, బొప్పని పద్మ, నారీ ఐలయ్య, పొన్నం వెంకటేశ్వర్ రావ్ , మచ్చ వెంకటేశ్వర్లు, యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు బొల్లు యాదగిరి, ప్రధాన కార్యదర్శి కొండమడుగు నర్సింహ, తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాటూరి బాలరాజు, జిల్లా సహాయ కార్యదర్శి కోమటిరెడ్డి చంద్రారెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు జెల్లెల్ల పెంటయ్య, గంగాదేవి సైదులు, రాచకొండ రాములమ్మ, జిల్లా కమిటీ సభ్యులు గాడి శ్రీనివాస్, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి వీర్లపల్లి ముత్యాలు, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి లావుడియ రాజు, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు పల్లెర్ల అంజయ్య, జూకంటి పౌలు, ప్రజా సంఘాల నాయకులు ఎరుకలి బిక్షపతి, యస్.డి ఉమర్, మేకల బాబు, బండారి శ్రీరాములు, కొండాపురం యాదగిరి, దొడ్డి బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ భవనం ఇక్కడ.. విద్యార్థులు అక్కడ..!

**భవనం సబ్బ లెవెల్ నుండి పెచ్చులు ఊడుతుండడంతో భయంతో ఖాళీ చేసిన వైనం**





**పి.ఏ.పల్లి,జూలై 23(జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా పి.ఏ.పల్లి మండల కేంద్రంలోని స్థానిక ఎస్సీ కాలనీ యందు ఉన్న అంగన్వాడీ భవనం విద్యార్థులు లేక వెలవెలబోయి తాళం వేసి గ్రామస్తులకు దర్శనమిస్తుంది. స్థానిక ఎస్సీ కాలనీ యందు సుమారుగా 100 నుండి 150 కుటుంబాలు ఉన్నాయి.గతంలో చిన్న పిల్లల కొరకు ఇక్కడ అంగన్వాడి సెంటరు ను అధికారులు ఏర్పాటు చేశారు.కానీ స్థానికంగా అక్కడ ఉన్న అంగన్వాడీ భవనం సబ్బ లెవెల్ నుండి పెచ్చులు ఊడి పడుతుండడంతో చిన్న పిల్లలకు ఏమైనా ప్రమాదం జరుగుతుందేమోనని ముందస్తుగానే అక్కడ ఉన్న అంగన్వాడీ కార్యకర్త ఉన్నతాధికారులతో మాట్లాడి అక్కడికి వచ్చే విద్యార్థులను మరో అంగన్వాడి సెంటరు కు తరలించారు.మండల కేంద్రంలో ఉన్న మరో అంగన్వాడి సెంటరు ఎస్సీ కాలనీ కి దూరంగా ఉండడంతో పిల్లల తల్లిదండ్రులు గత్యంతరం లేక తమ పిల్లలను ప్రైవేటు పాఠశాలలకు పంపుతున్నారు.ఇక్కడ విధులు నిర్వహించాల్సిన సిబ్బంది మరో అంగన్వాడీ సెంటరు నందు విధులు నిర్వహిస్తున్నారు.స్థానికంగా అక్కడ ఉన్న భవనాన్ని నిర్మించే సమయంలో సదరు కాంట్రాక్టర్ నాణ్యత ప్రమాణాలు పాటించక పోవడంతో పెచ్చులు ఊడుతున్నాయని కాలనీ వాసులు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు అంగన్వాడీ భవనానికి మరమ్మతులు చేయించి,అంగన్వాడీ సెంటరు ను పునరుద్ధరణ చేయించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# ఘనంగా సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం వార్షికోత్సవం



**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
ప్రముఖ యోగా గురువు చాడ పాపిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం 11వ వార్షికోత్సవ వేడుకలను బుధవారం ఆ శిక్షణ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.శిక్షణ తీసుకున్న యోగా సాధకులు పాల్గొని గురువు చాడపాపిరెడ్డిని ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఫిజియోథెరపీ డాక్టర్ సతీష్, సంత్ నిరంకార్ సంస్థ జిల్లా అధ్యక్షురాలు కదారి సరళ,సీనియర్ యోగా సాధకులు జాల వెంకట్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా డాక్టర్ సతీష్ మాట్లాడుతూ ప్రస్తుత పరిస్థితులలో యోగాకు చాలా ప్రాముఖ్యత ఉందని,యోగ నేర్చుకోవడం ద్వారా ఆరోగ్యానికి ఎన్నో విధాల మేలు జరుగుతుందని తెలిపారు. యోగాలో ప్రాణాయామం ముఖ్య పాత్ర పోషిస్తుందని అన్నారు.ఆసనాలు,సూక్ష్మ వ్యాయామం, సూర్య నమస్కారాలు చేసినప్పుడు శ్వాసను ఎక్కువగా తీసుకోవడం వలన శరీరంలోని అవయవాలకు కదలిక వచ్చేసి శరీర రుగ్మతలు,మానసిక ఒత్తిడి, నిద్రలేమి,బీపీ,షుగర్ లను అధిగమించవచ్చని తెలిపారు.ఈ సందర్భంగా యోగ గురువు చాడ పాపిరెడ్డి మాట్లాడుతూ 2014లో సూర్యాపేట పట్టణంలో యోగా శిక్షణ కేంద్రం స్థాపించి ఎంతో మందికి యోగా ద్వారా ఆరోగ్యపరంగా సేవలు అందిస్తున్నా నని తెలిపారు. ప్రస్తుత పరిస్థితులలో ప్రతి ఒక్కరికి నిత్యసాధనలో యోగ అవసరం అన్నారు.యోగా ద్వారా ఆకస్మిక గుండె పోటు, నిద్రలేమి, మానసిక ఒత్తిడిని జయించవచ్చని అన్నారు.అందరి ఆదరణ వల్ల రాష్ట్రస్థాయిలో యోగ ప్రచార సమితిలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా,తెలంగాణ యోగ టీచర్స్ కోఆర్డినేట్ కమిటీ సంస్థలో ఉమ్మడి నల్గొండ జిల్లాకు అధ్యక్షులుగా కొనసాగుచున్నట్లు తెలిపారు.రాష్ట్ర స్థాయి, జాతీయస్థాయిలో జరిగే యోగా పోటీలలో సూర్యాపేట ఉన్నత యోగా శిక్షణ కేంద్రం సాధకులు పాల్గొని ప్రతిభ కనపరచడం విశేషమని తెలిపారు. ముున్ముందు కూడా యోగా సాధకులు, అభిమానులు సహకారం అందించాలని కోరారు.ఇక్కడ శిక్షణ పొందిన నల్లెడ సుదర్శన్ రెడ్డి, కట్ట మమతకు ఆయుష్ డిపార్ట్మెంట్లో ప్రభుత్వ ఉద్యోగం రావడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సాధకులు వేల్పుల సుధాకర్, నల్లెడ సుదర్శన్ రెడ్డి, భాస్కరాచారి, వల్కి లింగయ్య,మల్లారెడ్డి, గోరెంట్ల శ్రీనివాస్, ఓ లింగయ్య, బాణాల శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మమత,జయలక్ష్మి, సుజాత, మంజుల రజిత,కళావతి, విజయ, లక్ష్మి, శ్రీనాథ్, చంద్రశేఖర్, శేఖర్, రవీంద్రచారి, నాగరాజు, మధు, మాధవి, శ్రీనివాస్, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# విద్యా సంస్థల బంద్ విజయవంతం

**విద్యారంగంపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదు**




**కోదాడ, జులై 23( జనం సాక్షి):**
తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కళాశాలల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల దోపిడీని అరికట్టాలని, రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రిని నియమించాలని డిమాండ్ చేస్తూ బుధవారం వామపక్ష విద్యార్థి యువజన సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన పాఠశాలలు, జూనియర్ కళాశాలల బంద్ విజయ వంతం అయిందని, కానీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఇప్పటికీ విద్యారంగంపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తూ విద్యార్థులను మోసం చేస్తున్నదని ఏఐవైఎఫ్, పివైఎల్ ఏఐఎస్ఎఫ్, పి డి ఎస్ యు నాయకులు ఆరోపించారు. విద్యా సంస్థల బంద్ సందర్భంగా పాఠశాలలు, జూనియర్ కళాశాలలోని విద్యార్థుల తరగతులను బహిష్కరించి, నినాదాలు చేస్తూ బంద్ ను విజయవంతం చేయడం జరిగింది.ఈ సందర్భం గా ఆయా విద్యార్థి, యువజన సంఘాల నాయకులు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రైవేట్, కార్పొరేట్ విద్యా సంస్థల్లో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని అనేక సంవత్సరాలుగా విద్యార్థి, యువజన సంఘాలు పోరాటాలు చేస్తు న్నా పాలకులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తు న్నారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో విద్యాశాఖకు మంత్రి లేకపోకడం వల్లనే విద్యారంగం కుంటు పడిందని వారు ఆరోపించారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుండి ఫీజుల రూపంలో లక్షలాది రూపాయలు దండుకుంటూ విద్యారంగాన్ని వ్యాపార రంగంగా మార్చిన కార్పొరేట్ విద్యా సంస్థలను ప్రభుత్వం స్వాధీన పరుచుకోవాలని సూచించారు. లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థులను వారి తల్లిదండ్రులను సమీకరించి పాలకవర్గాలపై సమరశీల పోరాటాలు నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చేపూరి కొండలు, పివైఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ధరావత్ రవి, ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తమ్మనబోయిన నరేష్, పిడిఎస్యు డివిజన్ ప్రధాన కార్యదర్శి పులి రాఖీలి, పిడిఎస్యు, ఏఐఎస్ఎఫ్ డివిజన్ నాయకులు విష్ణు, వికాస్, మాదాసు చరణ్, సిహెచ్ అజయ్, బి చందు కుమార్, ఉమేష్, వికాస్, సంధ్య, స్వరూప, అఖిల తదితరులు పాల్గొన్నారు.



## భువనగిరి ఇన్నర్ వీల్ క్లబ్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం డిస్ట్రిక్ట్ చైర్మన్ స్వర్ణ లత

**భువనగిరి,జులై 23(జనంసాక్షి)**
భువనగిరి ఇన్నర్ వీల్ క్లబ్ వారి నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవం %రాచీూ% కాలేజీ ఎదురుగాగల వివేరా హాల్ లో జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ చైర్మన్ స్వర్ణ లత విచ్చేసి కార్యక్రమన్ని జరిపించారు. ప్రెసిడెంట్ ఈ లావణ్య, సెక్రటరీ వెంకమ్మ కోశాధికారి పి. స్వాతి,వైస్ ప్రెసిడెంట్ డా.ఆశ్లేష జాయింట్ సెక్రటరీ భాగ్య, ఐఎస్ఓ సుభాషిణి, ఎడిటర్ ఉమాదేవి ప్రమాణం చేశారు. ఈ సందర్బంగా వికలాంగులకు సైకిల్ బహుకరించడం జరిగింది మరియు ఆశ వర్కర్ లకు చీరాల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి డా.జయశ్రీ, బండారు జయశ్రీ, జ్యోతి,సునీత,సుమిత్ర, డా.అనురాధ డా. ప్రశాంతి మరియు రోటరీ , రెడ్ క్రాస్ సభ్యులు చైర్మన్ దిడ్డి బాలాజీ, డైరెక్టర్, ఉపేంద్ర, స్పందన,బలరాం రెడ్డి హమీద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఐటిఐ & ఏటీసీ భువనగిరి లో

# రెండవ విడత అడ్మిషన్లు

**భువనగిరి టౌన్, జులై 23(జనంసాక్షి)**
యాదాద్రి భువనగిరి జిల్లా విద్యార్థి, విద్యార్థినులకు తెలియజేయునది 2025-26/27 సం. నకు రెండవ విడత అడ్మిషన్లకు 22-07-2025 నుండి 31-07-2025 వరకు వెబ్సైట్ : https:-//iti.telangana.gov.in నందు అర్హులైన (8వ, 10వ తరగతులు పాసైన ) ఆసక్తిగల అభ్యర్థులు onlineలో Rs100 ఫీజుతో దరఖాస్తు చేసుకోగలరు . దరఖాస్తు చేసుకున్న తదుపరి మీకు అలాట్మెంట్ అయిన ITI/ATC కి, ట్రేడ్ కల్గిన అలాట్మెంట్ కాపీ తో పాటు,అన్నీ ఒరిజినల్ సర్టిఫికెట్లు ,ఒక జిరాక్స్ సెట్తో రాగలరని, ఇట్టి అవకాశాన్ని విద్యార్థిని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జి. ఎస్.రమణానంద్ ఇంచార్జ్ ప్రిన్సిపాల్ ప్రభుత్వ ఐటిఐ భువనగిరి యాదాద్రి భువనగిరి జిల్లా తెలియజేసినారు.

# పాఠశాలల బంద్ కార్యక్రమం విజయవంతం

**డివైఎఫ్ఐ సోషల్ మీడియా ఇన్చార్జ్ బచ్చలకూర ప్రశాంత్**

మునగాల, జులై 23(జనం సాక్షి):
రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న పాఠశాలల బంద్ లో భాగంగా బుధవారం మండల పరిధిలోని నేలమర్రి గ్రామంలో పాఠశాలల బంద్ ను నిర్వహించిన అనంతరం డివైఎఫ్ఐ సోషల్ మీడియా ఇంచార్జ్ బచ్చలకూర ప్రశాంత్ మాట్లాడుతూ, అన్ని పాఠశాలలు, కళాశాలలో నెలకొని ఉన్న సమస్యలను పరిష్కారం చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ నాయకులు బి. సృజిత్, పి. ప్రవీణ్, ఆర్. విష్ణు, జె. సాయి, ఆర్. మహేష్, డి.సంతోష్, ఆర్. విశాల్, ఆర్. ప్రదీప్, బి. రవి, బన్నీ, ఆర్. ప్రవీణ్, బి. నాగేందర్ బాబు తదితరులు పాల్గొన్నారు.





## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని

# ఎమ్మెల్యేకు వినతి

**మునుగోడు జూలై 23 (జనంసాక్షి):** మునుగోడు నియోజకవర్గంలోని జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ జర్నలిస్ట్ యూనియన్ (ఐజేయు) మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు రాపోలు ప్రభాకర్ ఆధ్వర్యంలో బుధవారం క్యాంపు కార్యాలయంలో మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. అర్హులైన వారందరికీ ఇంటి స్థలాలు కేటాయించాలనీ, ప్రత్యేక కోటా కింద ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలన్నారు. ఆరోగ్య బీమా కింద ప్రత్యేకంగా హెల్త్ కార్డులు కేటాయించాలన్నారు. మరణించిన జర్నలిస్టు కుటుంబాలకు జీవితభీమ కింద రూ.10లక్షలు ప్రభుత్వం నుండి వచ్చేలా చూడమని,ఇందిరమ్మ ఇంటి స్థలాలు ఇవ్వలేని పక్షంలో బిపిఎల్ కింద అర్హులైన జర్నలిస్టులకు ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమం లో డిసిసిబి చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి, జర్నలిస్టులు ముడుపు శ్యాంసుందర్ రెడ్డి,దొమ్మాటి కృష్ణ, జాజుల స్వామి, కుంభం ఇంద్రసేనారెడ్డి,మార్నేని ప్రభాకర్,దుబ్బ విజయ భాస్కర్,రెడ్డిమల్ల వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా పై సబ్సిడీ తగ్గించాలనే కుట్రలు చేయొద్దు

❑ నానో యూరియా వాడకం తగ్గించాల్సిందే ❑ రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని డిమాండ్



**చింతకాని , జులై 23 (జనంసాక్షి)** చింతకాని మండల పరిధిలోని పరిధిలో కొదువూరు గ్రామంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు యూరియా పై ఇచ్చే సబ్సిడీలు తగ్గించాలని కుట్రలు చేస్తుందని రైతు సంఘం జిల్లా కార్యదర్శి మాదినేని రమేష్ ప్రభుత్వం పై మండిపడ్డారు. ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు యూరియా వాడకం వల్ల అధిక దిగుబడులు వచ్చి రైతు లాభం పొందే అవకాశాలు ఉన్నప్పటికీ దానిపై ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీని అరికట్టేందుకు ఇలాంటి పన్నాగాలు పని రైతులను ఊబిలో పడేసే పరిస్థితులు తీసుకురావడానికి ప్రయత్నాలు చేస్తున్నారన్నారు. వ్యవసాయ శాఖ అధికారులను పెట్టి నానో యూరియా వాడకాన్ని అధికంగా చేయాలని చూస్తున్నారని మండిపడ్డారు. అనాదికాలం నుండి ఏ విధంగా అయితే రైతులకు సబ్సిడీ కింద యూరియా ఇస్తున్నారు అదేవిధంగా కొనసాగించాలని నానో యూనియ నిలిపివేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ కార్యదర్శి మడిపల్లి గోపాలరావు మండల కార్యదర్శి రాచబంటి రాము వీరబాబు.




## పెండింగ్ లో ఉన్న స్కాలర్స్ షిప్స్‌ను వెంటనే విడుదల చేయాలి

డివైఎఫ్ఐ మేళ్లచెరువు మండల కార్యదర్శి భావన ఆదినారాయణ

**మేళ్లచెరువు జూలై 23 (జనంసాక్షి)** విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు విద్యాసంస్థలకు బందును ప్రకటించింది దానిలో భాగంగా మేళ్లచెరువు మండల కేంద్రంలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలో ఉన్న ప్రైవేట్ గవర్నమెంట్ స్కూల్స్ మరియు ఇంటర్మీడియట్ కాలేజీలను డివైఎఫ్ఐ కమిటీ ఆధ్వర్యంలో స్కూల్లో కాలేజీలను బంద్ చేయించారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర గవర్నమెంటు కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో విద్యా వ్యాపారనీ ఆ రికట్టాలని కార్పొరేట్ ప్రైవేట్ పాఠశాలలో పేద విద్యార్థులకు 25% ఉచిత అడ్మిషన్ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన విధంగా ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలని విద్యా హక్కు చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని, గురుకులాలకు సొంతభవనాలు నిర్మించాలి మే స్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని విద్యార్థులకు ఉచిత భాస్పాన్స్ ఇవ్వాలని డివైఎఫ్ఐ మండల కమిటీ ఆధ్వర్యం లో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి మెడికల్ అశోక్ వెంకటేశ్వర్లు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తాచాటాలి

రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా కొండా గోపి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ చింతకానిమండల స్థాయి కార్యాచరణ



**చింతకాని, జులై 23(జనంసాక్షి)** బిజెపి రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు, జిల్లా అధ్యక్షులు నెల్లూరు కోటేశ్వరరావు సూచనమేరకు త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎంపీటీసీ జడ్పీటీసీ సర్పంచుల ఎన్నికలకు శ్రేణులను సమన్వయం చేసే విధం గా చింతకాని పార్టీ కార్యాలయం లో మండల అధ్యక్షులు కొండా గోపి ఆధ్వర్యంలో నిర్వహించారు. రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అన్ని స్థానాల్లో పోటీ చేసేలా ఎక్కువ ఓట్లు సాధించి విజయం సాధించేలా ప్రణాళికలు రూపొందించారు. అన్ని ఎంపీటీసీ స్థానాల్లో జడ్పిటిసి స్థానంలో అన్ని గ్రామ పంచాయతీల్లో భారతీయ జనతా పార్టీ పోటీ చేస్తుందని దీనికి తగిన విధంగా పార్టీ శ్రేణులను సమాయత్తం చేసేలా స్థాయి కార్యాచరణ నిర్వహించారు. ఈ సమావేశానికి ముందడపు సుబ్బారావు , మండల కన్వీనర్ మద్దినేని వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిలు గోదా మంగయ్య ఇమ్మడి సత్యనారాయణ, మాజీ అధ్యక్షులు ఆలస్యం వరప్రసాద్, ఉపాధ్యక్షులు చింతల కృష్ణ, కోరిపెల్లి శ్రీను, కుందం అనంతరెడ్డి, కొండ వెంకన్న, కోట సికిందర్, చెన్నూరి నాగచారి, పోట్ల శ్రీను,కనకపుడి నాగయ్య, మండల అధ్యక్షులు సత్తెనపల్లి గోపి, బూత్ అధ్యక్షులు పులి ప్రవీణ్ గోదాప్రసాద్, కొరిపల్లి శేషు, తదితరులు కార్యకర్తలు పాల్గొన్నారు.




# చదువుతో పాటు నైపుణ్యం అవసరం

విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించేందుకు అటల్ టింకరింగ్ ల్యాబ్ దోహదం

కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్

కోదాడ టౌన్ జూలై 23 ( జనంసాక్షి )

విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో రాణించి గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగడానికి అటల్ టింకరింగ్ ల్యాబ్ లు ఎంతో దోహదపడుతుందని కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ తెలిపారు.బుధవారం పట్టణంలోని పీఎం శ్రీ బాయ్స్ హై స్కూల్ నందు కోదాడ,హుజూర్నగర్ రెండు డివిజన్ల పరిధిలోని పీఎం శ్రీ పాఠశాలల సైన్సు మరియు గణిత ఉపాధ్యాయులు 36 మందికి రెండు రోజులపాటు నిర్వహించిన శిక్షణ కార్యక్రమ ముగింపు సందర్భంగా వారి పాల్గొని మాట్లాడారు.విద్యార్థులకు చక్కటి గుణాత్మక విద్యను అందించేందుకు కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలతో ల్యాబ్ ను ఏర్పాటు చేసింది అన్నారు.నూతన ఆవిష్కరణలు, పరిశోధనలకు ల్యాబ్ లు దోహదం చేస్తాయన్నారు.జిల్లా సైన్స్ అధికారి లామ్ దేవరాజు మాట్లాడుతూ విద్యార్థులలో సైన్సు ఆసక్తిని పెంచి భావి భారత శాస్త్రవేత్తలుగా,ఆవిష్కర్తలుగా ఎదిగేందుకు కేంద్ర ప్రభుత్వం అటల్ టింకరింగ్ ల్యాబ్ లను ఏర్పాటు చేసిందన్నారు.రిసోర్స్ పర్సన్స్ కిషన్,ప్రశాంత్,రఘు లు రెండు రోజులపాటు ఉపాధ్యాయులకు శిక్షణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కోదాడ,హుజూర్నగర్ సైన్స్,గణిత ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీపై బురదజల్లే ప్రయత్నాలు మానుకోవాలి

బిఆర్ఎస్ నాయకుల చిల్లర రాజకీయాలు మానుకోవాలి

పినపాక కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం



**పినపాక, జూలై 23 (జనంసాక్షి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలంలోని కొందరు బిఆర్ఎస్ నాయకులు పనిగట్టుకుని కాంగ్రెస్ పార్టీపై అసత్య ఆరోపణలు చేయడం వారి స్థాయిని దిగజార్చుకునే ప్రయత్నం అని కాంగ్రెస్ పార్టీ పినపాక మండల అధ్యక్షుడు గోడిశాల రామనాథం అన్నారు. గత కొన్ని రోజులుగా మండల వ్యాప్తంగా జరుగుతున్న పేకాట స్థావరాలపై దాడులకు సంబంధించి మండల కాంగ్రెస్ పార్టీ పై తప్పుడు ప్రచారాలు చేస్తున్న నేపథ్యంలో ఇదంతా కాంగ్రెస్ పార్టీని అభాసపాలు చేయాలని దురుద్దేశంతో బిఆర్ఎస్ నాయకులు ఆడుతున్న నాటకమని మండల ప్రజలు గమనిస్తున్నారని, పేకాట రాయలుగా పేరుపొందిన ప్రతిపక్ష పార్టీ నాయకులు రానున్న స్థానిక ఎన్నికల్లో తలదించు కోవాల్సిన పరిస్థితి ఏర్పడబోతుందని ఇటువంటి నాయకులకు ప్రజలు తగిన గుణపాఠం రానున్న స్థానిక ఎన్నికల్లో అత్యధిక మెజారిటీతో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారు. కాంగ్రెస్ పార్టీలో కనీసం సభ్యత్వం లేని వారిని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలుగా నాయకులుగా ప్రకటించి పబ్బం గడుపుకునే కుటిల రాజకీయాలను బిఆర్ఎస్ నాయకులు మానుకోవాలని కనీస జ్ఞానం లేకుండా ప్రవర్తించే ప్రతిపక్ష పార్టీ నాయకులకు చంపపెట్టుగా స్థానిక ఎన్నికలే తగిన గుణపాఠం త్వరలో చెబుతామని తెలిపారు.



## కేరళ మాజీ సీఎంకు సంతాపం తెలిపిన సీపీఎం పార్టీ

**బూర్గంపహాడ్ జూలై 23 (జనంసాక్షి)**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా :- కేరళ మాజీ సీఎం వీఎస్ అచ్యుతానందన్ మృతి సీపీఎం పార్టీకి తీరనిలోటని సీపీఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం సారపాకలోని పార్టీ కార్యాలయంలో వీఎస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనేక కష్టాలను ఎదిరించి ఒడిదుడుకులు వచ్చినా తట్టుకుని కేరళలో సీపీఎం పార్టీ బలోపేతానికి విశేష కృషిచేసిన వారిలో అచ్యుతానందన్ ఒకరన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని ఆయన మృతి పార్టీకి తీరనిలోటన్నారు. ఈ కార్యక్రమంలో పాపినేని సరోజిని, ఎస్.అబిదా, మౌనిక, పాటి బాల్జి తదితరులు పాల్గొన్నారు.

### పాఠశాలల బంద్ సంపూర్ణం

**కనగల్, జూలై 23(జనం సాక్షి)**
పాఠశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారించి పరిష్కరించాలని కోరుతూ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో చేపట్టినరాష్ట్రవ్యాప్తంగా బంద్ లో భాగంగా మండలంలో ఎస్ఎఫ్ఐ విద్యార్థి సంఘ బాధ్యతలు పాఠశాలలు చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ సంఘ నాయకులు మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ 18 నెలలు కావస్తున్నప్పటికీ విద్యాశాఖ మంత్రి లేకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ పాఠశాలను మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, గురుకులాలలో సదుపాయాలు కల్పించడంతోపాటు హాస్టల్లో నాణ్యమైన భోజనాలు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఎం డి అక్రమ్, మండల కార్యదర్శిఇరుగంటి హరిచంద్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు ఆకారం కుమార్, రఫీ, నాగరాజు, హేమంత్, ధనంజయ్, శివ తదితరులు ఉన్నారు.




# మధిరలో విద్యాసంస్థల బంద్ విజయవంతం

**మధిర, జూలై 23 జనంసాక్షి:**
స్థానిక మధిర పట్టణం మరియు పరిసర ప్రాంతాల్లో రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు తలపెట్టిన బంద్ విజయవంతమైంది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మదుపల్లిలక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐదేళ్లుగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్ లను ఫీజు రీయింబర్స్మెంట్ లను విడుదల చేయాలని, ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో ఉంటున్న గురుకులాలకు పక్కా భవనాలను నిర్మించి ఇవ్వాలని, సంక్షేమ హాస్టల్లో డైనింగ్ హాల్ సదుపాయాలు ఏర్పాటు చేయాలని, రెగ్యులర్ ఎంఈఓ ,డీఈవో, పోస్టులను భర్తీ చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్స్ లో సమయానుకూలంగా డైట్ బిల్స్ ని చెల్లించాలని, ప్రతినెల కాస్మోటిక్ చార్జీలను విద్యార్థులకు అందించాలని, శిథిలవస్థలో ఉన్న పాఠశాల బిల్డింగ్స్ ప్లేస్ లో నూతన భవనాల నిర్మించాలని, రేషనలైజేషన్ పేరుతో పాఠశాలల ఎత్తివేతలను ఉపసంహరించుకోవాలని, నూతన




జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని తదితర డిమాండ్లతో చేపట్టడం జరిగిందని తెలిపారు. గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అయినా ప్రభుత్వ విద్యను పటిష్టం చేసే దానికోసం కృషి చేయాలని విద్యాశాఖ మంత్రిని వెంటనే కేటాయించాలని వారు ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ బంద్ ను జయప్రదం చేసిన ప్రభుత్వ మరియు ప్రైవేటు కళాశాలలో పాఠశాలల విద్యార్థులకు, ప్రైవేటు కళాశాలల పాఠశాలల యాజమాన్యాలకు ఈ సందర్భంగా వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ మధిర మండల నాయకులు గోపీనాథ్ ఏఐఎస్ఎఫ్ నాయకులు నరేంద్ర సాయి గోపి మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్త విద్యాసంస్థల బంద్ జయప్రదం

### విద్యార్థిని విద్యార్థులతో ఎస్ఎఫ్ఐ ప్రదర్శన

**బోనకల్, జూలై 23 ( జనంసాక్షి ):**
వామపక్షాల విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా విద్యా సంస్థల బంద్ కు పిలుపునివ్వడంతో భారత విద్యార్థి ఫెడరేషన్ ఆధ్వర్యంలో బోనకల్ మండలంలో లోని ప్రతి పాఠశాల, జూనియర్ కళాశాల బంద్ ను జయప్రదం చేయడం జరిగినది. ఈ బంద్ కార్యక్రమం లో విద్యార్థిని విద్యార్థులతో బోనకల్ మండల జూనియర్ కళాశాల నుండి ప్రదర్శన నిర్వహించడం జరిగినది , ఈ ప్రదర్శనలో ఎస్ఎఫ్ఐ బోనకల్ మండల కమిటీ సభ్యుడు మ్రి.సాయికుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వం చేసిన తప్పులు మేము చెయ్యము అని అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం కూడా




విద్యార్థుల పట్ల అదే వైఖరిని కొనసాగిస్తున్నది అని అధికారం లోకి వచ్చి ఏడాదిన్నర కాలం అవుతున్న విద్యారంగ సమస్యలపై కనీస సమీక్ష నిర్వహించలేదు విద్యాశాఖ మంత్రిని నియమించలేదు అని , విద్యారంగంలో ఖాళీగా ఉన్న అన్ని ఎంఈఓ ,డిఈఓ లెక్చరర్ పోస్టులను భర్తీ చేయాలని , ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటిక్స్ చార్జీలను ,స్కాలర్షిప్ మరియు ఫీజు రీయింబర్స్మెంట్ విడుదల చేయాలని, విద్యార్థులకు ఉచిత ఆర్టీసీ బస్సు పాస్ ఇవ్వాలని, అన్ని విద్యాసంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని, గురుకులాలకు సొంత భవనాలు నిర్మించాలని, జాతీయ నూతన విద్యా విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్రవ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాలు ఈ బందుకు పిలుపునిచ్చాయని తెలిపారు , ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జూనియర్ కళాశాల సెక్రటరీ రోహిత్, గర్ల్స్ కన్వీనర్ మహిమ జ్యోతి, కో కన్వీనర్ దీవెన , జశ్వంతి, కీర్తన, శివ,అరవింద్,తదితరులు పాల్గొనారు.

# విద్యాసంస్థల బంద్ విజయవంతం

- విద్యాశాఖ మంత్రిని నియమించాలి
- స్కాలర్షిప్స్ ,ఫీజు రీయింబర్స్మెంట్, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలు విడుదల చేయాలి
- విద్యాహక్కు చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలి
- ఫీజు నియంత్రణ చట్టం తీసుకురావాలి
- పిడిఎస్‌యు, ఎస్ఎఫ్ఐ, ఏఐఎస్ఎఫ్




**టేకులపల్లి, జూలై 23 (జనంసాక్షి):**
వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా విద్యారంగ సమస్యల పరిష్కారానికై ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు కళాశాలలు బంద్ నిర్వహించి విజయవంతం చేశారు. ఈ సందర్భంగా వామపక్ష విద్యార్థి సంఘాల నాయకులు పి డి ఎస్ యు జిల్లా నాయకులు బి.అరుణ్, ఎస్ ఎఫ్ ఐ జిల్లా నాయకులు కిషోర్, పిడిఎస్యు జిల్లా నాయకులు గంగాధర గణేష్, ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా నాయకులు కర్లపూడి సుందర పాల్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి 18 నెలలు కావస్తున్న ఇప్పటివరకు విద్యాశాఖ మంత్రిని నియమించలేదని అసమర్థత ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వమని, తక్షణమే విద్యాశాఖ మంత్రిని నియమించాలని,గత కొన్ని సంవత్సరాలు గా 8,600 కోట్ల రూపాయల పెండింగ్ స్కాలర్షిప్స్ ఫీజు రీయింబర్స్మెంట్ తక్షణమే విడుదల చేయాలని, ఇంటర్మీడియట్ కళాశాలలో మధ్యాహ్న భోజనం పథకాన్ని అమలు చేయాలని,విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్ పాసులు ఇవ్వాలని, ఎయిడెడ్ పాఠశాలలకు పెండింగ్ నిధులు విడుదల చేయాలని,నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని అసెంబ్లీలో తీర్మానం చేయాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, లెక్చరర్ పోస్టులు ఎంఈఓ, డీఈవో పోస్టులను భర్తీ చేయాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న పాఠశాలకు కళాశాలలు, హాస్టల్స్ సొంత భవనాలు నిర్మించాలని, సంక్షేమ హాస్టల్స్ జనరల్ హాస్టల్స్ పెండింగ్ లో ఉన్న మెస్ ,కాస్మోటిక్స్ బకాయిలను విడుదల చేయాలని, ప్రవేట్ విద్యా సంస్థల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు భద్రత కల్పించాలని,తదితర డిమాండ్ల విద్యారంగ సమస్యల పరిష్కారానికి రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా భద్రాచలం పట్టణంలో ఉన్నటువంటి ప్రభుత్వ ప్రైవేటు విద్యాసంస్థలు బందు నిర్వహించడం జరిగిందని వారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న విద్యారంగా సమస్యలను తక్షణమే పరిష్కరించన యెడల విద్యార్థులందరినీ ఐక్యం చేసి,గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి ఏ గతి అయితే పట్టిందో విద్యార్థుల జీవితాలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాటలాడుకుంటే గత ప్రభుత్వానికి పట్టిన గతే ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికి పడుతుందని వారు హెచ్చరించారు. విద్యారంగ సమస్యలను పరిష్కరించన యెడల రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి లోకాన్ని ఐక్యం చేసి ఉద్యమాలు ఉధృతం చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ బంద్ విజయవంతానికి సహకరించిన విద్యార్థులకు పాఠశాల కళాశాల యాజమాన్యాలకు ధన్యవాదా లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పి డి ఎస్ యు నాయకులు వి. భార్గవ్.టి దివ్య పి.జీవన్. ఎస్ఎఫ్ఐ నాయకులు సాయి, పవన్ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా విద్యుత్ 'ట్రాన్స్ఫార్మర్'..!

◆మోడల్ స్కూల్ క్రీడాస్థలం మధ్యలో ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ◆ క్రీడలు ఆడుకోవడానికి ఇబ్బంది పడుతున్న విద్యార్థులు ◆క్రీడా ప్రాంగణం నుండి ట్రాన్స్ఫార్మర్ ను తొలగించాలని అధికారులకు విద్యార్థుల వేడుకోలు





**పి.ఏ.పల్లి,జూలై 23(జనంసాక్షి)**
నల్లగొండ జిల్లా పి.ఏ.పల్లి మండల కేంద్రానికి కూత వేటు దూరంలో ఉన్న దుగ్యాల మోడల్ స్కూల్ క్రీడాస్థలం మధ్యలో ప్రమాదకరంగా విద్యుత్ 'ట్రాన్స్ఫార్మర్' ఉన్న విద్యుత్ శాఖ అధికారులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఒకవైపు విద్యార్థుల చదువుతోపాటు క్రీడలలో కూడా రాణించాలని చెబుతుంది.కానీ విద్యార్థు లకు అదే శాపంగా మారింది. విద్యార్థులు క్రికెట్,వాలీబాల్,కోకో మరియు ఇతర ఆటలు ఆడుకోవాలంటే పాఠశాల క్రీడాస్థలం మధ్యలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ఉండడంతో ఆటలు ఆడుకోవడానికి వీలు లేకుండా పోయింది. ఇటీవల మోడల్ స్కూల్ హాస్టల్ లో జరిగిన ఫుడ్ పాయిజన్ ఘటనకు జిల్లా ప్రభుత్వ యంత్రాంగం కదిలి జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆదేశాల మేరకు హాస్టల్ యందు ఉన్న జమ్మును పూర్తిగా తొలగించి హాస్టల్ మరియు పాఠశాల క్రీడా ప్రాంగణంలో మొత్తం పూర్తిస్థాయిలో మట్టిని పోసి చదును చేశారు. అంతా బాగానే ఉన్నా "దేవుడు కరుణించిన పూజారి కరుణించలేదు" అన్నట్లు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం వల్ల క్రీడాస్థలం ప్రాంగణంలోనే ట్రాన్స్ఫార్మర్ అలానే ఉండిపోయింది.ఇప్పటికైనా జిల్లా ప్రభుత్వ యంత్రాంగం స్పందించి మోడల్ స్కూల్ మరియు హాస్టల్ క్రీడా ప్రాంగణం మధ్యలో ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ ను తొలగించాలని విద్యార్థులు డిమాండ్ చేస్తున్నారు.మరి విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ తొలగిస్తారో.. లేదో వేచి చూడాలి మరి.!



## విద్యార్థులకు షూ పంపిణీ చేసిన ఇలియాస్ మహమ్మద్

**భువనగిరి రూరల్, జూలై 23(జనం సాక్షి)**
మండలంలోని అనంతారం, తాజ్ పూర్ ప్రైమరీ స్కూల్లో 121 మంది విద్యార్థులకు ఇలియాస్ మహమ్మద్ ఉచితంగా షూ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. చక్కగా చదువుకొని గ్రామానికి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం తదితరులు పాల్గొన్నారు.

## వజిరాబాద్ ముల్కల్ కాల్వ మేజర్లకు నీటి విడుదల



**మిర్యాలగూడ, జూలై 23 (జనం సాక్షి)**
నాగార్జునసాగర్ ప్రధాన ఎడమ కాలువకు నీటి విడుదల చేయడంతో కాలువ పైన ఉన్న ప్రధాన వజీరాబాద్, ముల్కలకాల్వ మేజర్లకు ఎమ్మెల్సీ శంకర్ నాయక్ తో కలిసి ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి గేట్లను ఎత్తి నీటిని విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా వజిరాబాద్, ముల్కల కాల్వ మేజర్ తో ఆయకట్టులో ఉన్న ప్రధాన చెరువులను నింపాలని అధికారులకు సూచించారు. వర్షాలు తక్కువగా ఉండడంతో ఆయకట్టులో భూగర్భ జలాలు రోజురోజుకు తగ్గిపోతుండటంతో చెరువులను నింపడంతో గ్రామాల్లో బోర్లు సాగునీటి ఎద్దడిని నివారించే అవకాశం ఉన్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు రైతులు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్లిన ఎంపీడీవోను ఘనంగా సన్మానించిన కార్యాలయ సిబ్బంది

**పెన్ పహాడ్ జూలై 23 (జనంసాక్షి) :**
మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహించిన జంజానాల వెంకటేశ్వరరావు ఇటీవల బదిలీపై నల్లగొండ జిల్లాకు వెళ్లడంతో బుధవారం ఆయనను పంచాయితీ కార్యదర్శులు కార్యాలయ సిబ్బంది,ఈ జి ఎస్ సిబ్బంది, మర్యాదపూర్వకంగా పూలమాలవేసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బదిలీపై వెళ్లిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ తాను పనిచేసిన 14 నెలల కాలంలో సహకరించిన ప్రతి ఒక్కరికి, సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. మండల ప్రజలు, సిబ్బందితో తనకున్న అనుబంధాన్ని ఆత్మీయతను గుర్తు చేసుకున్నారు. అనంతరం నూతనంగా విచ్చేసిన ఎంపీడీవో ఏ. జానయ్య మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగికి బదిలీలు సహజమని తెలిపారు. నూతన ఎంపిడిఓ కు సిబ్బంది శాలువా కప్పి స్వాగత సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపీవో రవి,పంచాయితీ కార్యదర్శులు, ఈసీ మహేష్,టిఏ ఏక స్వామి, ఫీల్డ్ అసిస్టెంట్లు,ఈజిఎస్, కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు...





## మర్రిగూడ ఎంపీపీ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా

### సొంత గూటికి చేరిన మర్రిగూడ ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ

**మర్రిగూడ, జూలై 23 (జనంసాక్షి)**
మర్రిగూడ మాజీ ఎంపీపీ గండికోట రాజమణి బుధవారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేశారు. హైదరాబాద్ లో తెలంగాణ భవన్ లో మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్‌రెడ్డి, మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు..ఈ సందర్భంగా కేటీఆర్ కండువా కప్పి గండి కోట రాజమణి హరికృష్ణ ను పార్టీ లోకి ఆహ్వానించారు.మర్రిగూడ కాంగ్రెస్ పార్టీలో గ్రూప్ రాజకీయలు.పార్టీలోప్రోటోకాల్ పాటించకపోవడం. ఇందిరమ్మ ఇండ్ల జాబితాలో అర్హులకు ఇండ్లు ఇవ్వలేదని.అమలు కాని హామీలతో పార్టీ ప్రతిష్ట దిగజారిందని. ఈ కారణాల వల్లనే పార్టీ మారినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటూ జగన్, జిల్లా నాయకులు బచ్చు రామకృష్ణ, రామిడి వెంకటరమణారెడ్డి, తమ్మడపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీనర్సింహ, పిఎసిఎస్ డైరెక్టర్ మేకల గోవర్ధన్, యంజాల యాదగిరి, చెల్లం వెంకటేష్, జిల్లా శివ తదితరులు పాల్గొన్నారు..




విద్యా సమస్యలపై బుధవారం విద్యార్థి సంఘాల జేఏసీ ఇచ్చిన విద్యాసంస్థల బంద్ కారేపల్లిలో విజయవంతమైంది. మండలంలోని ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలలు, కళాశాలలు బంద్ జరిగింది. విద్యార్థి సంఘాల నాయకులు విద్యాసంస్థలను బంద్ చేయించారు.




## సూర్యాపేట ఆర్టీసీ డిపోలో ఘనంగా మహాలక్ష్మీ సంబరాలు

**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న మహాలక్ష్మి పథకం ద్వారా టీజీఎస్ ఆర్టీసీ మహిళల కోసం ప్రారంభించిన ఉచిత బస్ ప్రయాణం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా 200 కోట్ల ఉచిత ప్రయాణాలతో మహిళలు సుమారు రూ.6680 కోట్ల ప్రయాణ ఛార్జీలను ఆదా చేసుకున్నారు.ఈ సందర్భంగా టీజీఎస్ ఆర్టీసీ సూర్యాపేట డిపోలో మహాలక్ష్మి సంబరాలను బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు సూర్యాపేట ఆర్డీఓ వేణు మాధవరావు, ఇంచార్జ్ ఆర్డీవో జయప్రకాశ్ రెడ్డి, డిప్యూటీ ఆర్ఎం భీమ్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని మహిళా ప్రయాణికులు శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మొట్టమొదటగా ప్రవేశ పెట్టిన మహాలక్ష్మీ పథకమని,ఈ పథకం ప్రవేశపెట్టిన నాటి నుండి బుధవారం నాటికి మహాలక్ష్మి పథకం ద్వారా 200 కోట్ల ఉచిత ప్రయాణాలు చేసి 6680 కోట్ల రూపాయల ప్రయాణ చార్జీలను మహిళా ప్రయాణికులు ఆదా చేసుకున్నట్లు తెలిపారు.మహాలక్ష్మి పథకాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.సూర్యాపేట డిపో పరిధిలో 2 కోట్ల 11 లక్షల ఉచిత ప్రయాణాలు చేసి రూ.122 కోట్ల ప్రయాణ చార్జీలను ఆదా చేసుకున్నారని డిప్యూటీ రీజినల్ మేనేజర్ భీమ్ రెడ్డి తెలిపారు.ప్రతి రోజు సూర్యాపేట డిపో బస్సులలో ప్రయాణిస్తూ వివిధ హోదాలలో ఉద్యోగాలు చేస్తున్న ఐదుగురు మహిళా ప్రయాణికులను గుర్తించి, సన్మానించి బహుమతులను అందజేశారు.స్కూల్స్, కాలేజీల యందు మహాలక్ష్మి పథకం గురించి నిర్వహించిన వ్యాసరచన పోటీల విజేతలకు బహుమతులను అందించారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజరు బి.సైదులు, ఏఎంఎఫ్ వీరాచారి, స్టేషన్ మేనేజర్ బిక్షమమ్మ, ఆర్వీ సింగ్ , వెల్ఫేర్ బోర్డు మెంబర్లు ఎన్.మల్లిక, యూసుఫ్, ఏడీసీలు జీ.వెంకటేశ్వర్లు, కెఆర్ చారి, ఘని, రమేష్, జామ్మా,ఏకాంబరం,సిబ్బంది,విద్యార్థులు,వారి తల్లిదండ్రులు, మహిళా ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

# ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలి

## వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యాసంస్థల బంద్




**సూర్యాపేట ప్రతినిధి(జనంసాక్షి):** జిల్లా కేంద్రంలో వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో తలపెట్టిన విద్యాసంస్థల బంద్ విజయవంతంగా నిర్వహించడం జరిగినట్లు పిడిఎస్ యు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహాద్రి, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు ధనియాకుల శ్రీకాంత్ వర్మ, ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు గడ్డం నాగరాజు, పివైఎల్ నాయకులు బండి రవి తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలలో ఫీజుల నియంత్రణ చట్టం తీసుకురావాలని, విద్యా శాఖలో ఖాళీగా ఉన్న అన్ని పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని, పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ ను విడుదల చేయాలని అన్నారు. అన్ని ప్రభుత్వ విద్యా సంస్థలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని అన్నారు. పెండింగ్ లో ఉన్న మెస్ కాస్మోటిక్ చార్జీలను విడుదల చేయాలని, బెస్ట్ అవైలబుల్ స్కీం బకాయిలను విడుదల చేయాలని పేర్కొన్నారు. ఎయిడెడ్ పాఠశాలలకు నిధులను కేటాయించాలని, విద్యార్థులకు ఆర్టీసీలో ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని అన్నారు. నూతన జాతీయ విద్యా విధానం 2020 ను తెలంగాణ లో అమలు చేయకుండా అసెంబ్లీలో తీర్మానం చేయాలని కోరారు. విద్యాశాఖకు మంత్రిని కేటాయించాలని, విద్యా కమిషన్ సిఫారసు చేసిన సూచనలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లెనిన్, మాధవ్, శ్రావణ్, శివ, జస్వంత్, వినయ్, సంతోష్,శివతేజ తదితరులు పాల్గొన్నారు.




# విద్యా సంస్థల బంద్ విజయవంతం

**చండూరు, జులై 23 ( జనంసాక్షి ) :** విద్యారంగంలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం బుధవారం రాష్ట్ర వ్యాప్తంగా వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో విద్యా సంస్థల బంద్ కు పిలుపునిచ్చిన విషయం పాఠకులకు విదితమే. అందులో భాగంగా చండూరు మండల కేంద్రము లో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యా సంస్థల బంద్ పూర్తి విజయవంతమైంది. స్థానిక ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు స్వచ్ఛందంగా బంద్ పాటించారు. అంతే కాకుండా ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలను సైతం బంద్ చేయించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ చండూరు మండల కార్యదర్శి కురుపాటి పరమేష్ మాట్లాడుతూ విద్యారంగ సమస్యల పరిష్కారం లో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఖాళీగా ఉన్న ఎంఈఓ, డీఈఓ పోస్టులను భర్తీ చేయాలని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని, పెండింగ్ లో ఉన్న ఫీజు రీ ఎంబర్స్ మెంట్ స్కాలర్ షిప్ లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఇరిగి ప్రవీణ్, హరికృష్ణ, రాజు, చరణ్, రమేష్, జోగేదంర్, నవీన్, మహేష్, జగన్ తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వాన్ని చాటుకున్న శివారెడ్డి

### తండ్రి మృతితో ఇబ్బందులు పడుతున్న కూతుర్లకు చేయూత

### 30 వేల ఫిక్స్డ్ బాండ్ అందజేత

**పెన్ పహాడ్ జూలై 23 (జనం సాక్షి) :** సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండలం లింగాల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకురాలు గార్లపాటి స్వర్ణ కుమారుడు గార్లపాటి శివారెడ్డి ప్రాంతం ఏదైనా ఆపదలో ఉన్న వారిని ఆదుకోవాలని ఉద్దేశంతో జిల్లా కాని జిల్లాలో ఒక కుటుంబానికి మానవత్వాన్ని చాటుకుని చేయూతను అందించారు ఆయన తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... సిద్దిపేట జిల్లా జగదేవ్ పూర్ మండలం కొండాపూర్ గ్రామంలో ఇటీవల తీగుళ్ల రాజు ఆత్మహత్య చేసుకుని మృతి చెందడంతో బీద కుటుంబానికి చెందిన అతని కుమార్తెలు చైతన్య, వైష్ణవి లకు మానవత్వాన్ని చాటుకుని 30 వేల రూపాయల ఫిక్స్డ్ బాండ్ అందించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీద కుటుంబాన్ని ఆదుకోవడం తనకు పుణ్య కార్యం అనిపించిందని అన్నారు ఆయన తల్లి స్వర్ణ కూడా లేనివారికి సహాయాన్ని అందించి ఆదుకుంటుంది అదే సుగుణాలను ఆమె కుమారుడు శివారెడ్డి పునికిపుచ్చుకున్నాడని పలువురు శివారెడ్డిని అభినందిస్తున్నారు... చేతునందుకున్న రాజు కుటుంబ సభ్యులు శివారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు.



# బురద గుంటల మయమైన ప్రధాన రహదారి...?

### రోడ్డుపై వరి నాటు వేసి నిరసన తెలిపిన సిపిఎం నాయకులు...!

**పెన్ పహాడ్ జులై 23 (జనంసాక్షి) :** బురద గుంటలుగా మారిన ప్రధాన రహదారిపై సిపిఎం నాయకులు వరి నాట్లు వేసి నిరసన తెలిపి సంఘటన మండల పరిధిలోని అనాజిపురం, దోసపహాడ్ రహదారిపై బుధవారం జరిగింది. రోడ్డుపై గుంటలు ఏర్పడి వాహనదారులు ఇబ్బంది పడుతుంటే వానాకాలం కురుస్తున్న వర్షాలకు గుంటలలో నీరు నిండి రహదారి అంతా బురద మయంగా మారి కనీసం పాదచారులు నడవడానికి కూడా వీలు లేకుండా రహదారి ఉండడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నామని తెలిపారు. గ్రామం నుండి దోసపహాడ్ కు వెళ్లే ప్రధాన రహదారి మొత్తం గుంటల మయమై అధ్వాన్న స్థితిలో ఉండటంతో తక్షణమే సంబంధిత అధికారులు రోడ్డు పనులు నిర్మించాలని, సిపిఎం పార్టీ నాయకులు భోగరాజు శ్రీకాంత్ మాట్లాడుతూ వాహనదారుల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడిందని. వ్యవసాయ పనులకు వెళ్లే ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనదారులు, రోడ్డుపై నడిచే పాదాచారులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వంలో అనేకమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లినా స్పందనలేదని, ఈ ప్రభుత్వంలోనైనా మార్పు కనిపిస్తుందేమోనని చూస్తే స్పందన కరువైందని ప్రజా సమస్యల పైన ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించకపోవడం శోచనీయమన్నారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా తక్షణమే రోడ్డు పనులు నిర్మించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కొండేటి రాములు, లక్కపాక ముత్తయ్య, వెంకన్న, సోములు, వీరయ్య, తదితరులు పాల్గొన్నారు....

# నేరాల నివారణలో యువత భాగస్వామ్యం కావాలి

### మునగాల సీఐ రామకృష్ణారెడ్డి

**మునగాల, జూలై 23(జనంసాక్షి):** నేరాల నివారణలో యువత భాగస్వామ్యం కావాలని, సీసీ కెమెరాల ఏర్పాటు ప్రాముఖ్యత పెద్దవారికి వివరించాలని మునగాల సీఐ రామకృష్ణారెడ్డి అన్నారు. బుధవారం జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ ఆదేశాల మేరకు పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలనందు మునగాల పోలీసు అధ్వర్యంలో ఆదర్శ పాఠశాలలోని విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కొరకు ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ, కాన్ఫిడెంట్ బిల్డింగ్, మంచి అలవాట్ల పట్ల అవగాహన కలిగి ఉండాలని, చెడు అలవాట్లకు దూరంగా ఉంటూ సమాజ రక్షణలో యువకులు ముందుండాలని యువతకు సూచన ఇచ్చారు. శాంతియుత సమాజం కోసం పోలీసులు నిరంతర కృషి చేస్తున్నారని, ఇతరులకు చైతన్యం కలిగించే కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావాలని, మంచి నడవడిక కలిగి ఉండే యువత దేశానికి రేపటి భవిష్యత్తు అన్నారు. ఇలాంటి చెడు వ్యసనాలకు లోనై యువత బంగారు భవిష్యత్తును పాడు చేసుకోవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో మునగాల ఎస్సై బి ప్రవీణ్ కుమార్, పోలీసులు పాల్గొన్నారు.



# రైల్వే అండర్ బ్రిడ్జి నీటి ప్రవాహం వ్యవసాధికారి కారు

## రైతుల సాయంతో ఏవోకు తప్పిన ప్రమాదం



**కారేపల్లి, జూలై 23(జనంసాక్షి) :** కారేపల్లి మండల వ్యవసాయాధికారి బట్టు అశోక్ కుమార్ బుధవారం నీటి ప్రవాహంలో చిక్కుకోని ప్రమాదం నుంచి బయటపడ్డారు. గాదెపాడు రైల్వే అండర్ బ్రిడ్జీ లో వర్షాలకు నీరు ఉధృతంగా ప్రవహిస్తుంది. వ్యవసాయ పంటలను పరిశీలన, ఎరువుల దుకాణాల తనిఖీకి కారేపల్లి మండల వ్యవసాయాధికారి బట్టు అశోక్కుమార్ చీమలపాడు ప్రాంతానికి వెళ్లటానికి బస్వాపురం, చర్లపల్లి మీదిగా వెళ్తున్నాడు. గాదెపాడు సమీపంలోని రైల్వే అండర్ బ్రిడ్జీ లో నీరు ప్రవహిస్తుండగా ఆ నీటి ఉధృతిని అంచనా వేయకుండా తక్కువగా వస్తున్నాని తలంచిన ఏవో బ్రిడ్జీ నీటిలో నుండి కారును తీసుకవెళ్ళక నీటి ఉధృతికి కారు అగి నీటిలో చిక్కుకుంది. నీరు 5 మీటర్లు ప్రవహిస్తుండటంతో కారు ఎటు వెళ్లలేని పరిస్థితి వచ్చింది. ప్రమాదాన్ని పసిగట్టిన చుట్టుపక్కల రైతులు కారు వద్దకు వెళ్ళి అతి కష్టం మీద కారు డోర్ తీసి ఏవోను రక్షించారు. దీంతో పెద్దప్రమాదం తప్పింది. ఏవో కారును తాళ్లు కట్టి బయటకు లాగారు.